జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 21 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 167 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తదియ - 17:30:46 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 27:26:18 వరకు కరణంతైతిల - 06:04:51 వరకు, గర - 17:30:46 వరకు పక్షంశుక్ల యోగంశివ - 07:08:55 వరకు, సిద్ధ - 29:21:11 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com


## బంగ్లాదేశ్ అధ్యక్షుడిగా మీర్జా ఫఖ్రుల్

**దేశ 23వ అధ్యక్షుడిగా ఎన్నిక**
**దాదాపు 35 ఏళ్ల తర్వాత ఎన్నికలు**

న్యూఢిల్లీ,ఆగస్ట్20(ప్రజాజ్యోతి): బంగ్లాదేశ్‌లో కీలక రాజకీయ పరిణామం జరిగింది. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) మాజీ ప్రధాన కార్యదర్శి మిర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగీర్ దేశ 23వ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గురువారం జాతీయ పార్లమెంట్ (జాతీయ సంసద్)లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఆయన 255 ఓట్లు మిగతా 2లో..

## ధాన్యం బకాయిల ఎగవేత

**రైలుమిల్లర్లపై చర్యలకు రంగం సిద్ధం**
**ఈడీకి నివేదిక అందచేసిన తెలంగాణ ప్రభుత్వం**

హైదరాబాద్,ఆగస్ట్20(ప్రజాజ్యోతి): తెలంగాణలో ప్రభుత్వ ధాన్యం బకాయిలను భారీగా ఎగవేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రైస్ మిల్లర్లపై సివిల్ సప్లయ్ శాఖ చర్యలకు సిద్ధమవుతోంది. ప్రభుత్వానికి భారీ మొత్తంలో బకాయిపడిన 20 మంది రైస్ మిల్లర్ల జాబితాను సివిల్ సప్లయ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి అందజేసినట్లు సమాచారం. మిగతా 2లో..



# సమస్యల పరిష్కారమే అసలైన సమాఖ్యవాదం

- దక్షిణాది అభివృద్ధి చెందితేనే.. దేశాభివృద్ధి పరుగులు
- కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు చేయూత
- పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి
- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మహాబలిపురం,ఆగస్ట్20(ప్రజాజ్యోతి): కేంద్ర,రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను సామరస్య పూర్వకంగా పరిష్కరించడంతో పాటు తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేయడమే సహకార సమాఖ్యవాద స్ఫూర్తి అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భిన్నమైన ప్రయోజనాలు ఎదురైనప్పుడు కూడా న్యాయబద్ధమైన పరిష్కారాన్ని కనుగొనగలగడమే సమాఖ్య వ్యవస్థకు అసలైన పరీక్ష అని మిగతా 12లో..



# పథకాలకు చట్టబద్ధత ఏంటి?

- ప్రజాధనం చెల్లింపుల వ్యవహారంలో స్పష్టతేది?
- పరిహారం అందక కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు
- సంక్షేమ పథకాలకు న్యాయస్థానం వ్యతిరేకం కాదు
- చెల్లింపుల్లో ప్రాధాన్యం ఉండాలన్నదే మా విధానం
- పథకాల అమలుపై రాష్ట్ర హైకోర్టు కీలక వ్యాఖ్యలు
- దీనిపై సమగ్ర విచారణ చేపట్టాల్సి ఉందన్నకోర్టు




న్యూఢిల్లీ,ఆగస్ట్20(ప్రజాజ్యోతి): నిధుల వినియోగానికి సంబంధించి ప్రభుత్వ నిర్ణయాల్లో జోక్యం చేసుకోవడానికి కోర్టుకు ఆసక్తి లేదని, అయితే ప్రజాధనం చెల్లింపుల వ్యవహారంలో ప్రభుత్వానికున్న ప్రాధాన్యాలేమిటో తెలియాల్సిన అవసరం ఉందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఓవైపు ఉన్న ఎకరా, అరెకరాను ప్రభుత్వానికిచ్చి పరిహారం కోసం సన్నకారు రైతులు ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతుంటే, మరోవైపు సంక్షేమ పథకాలకు చెల్లింపులు చేస్తున్నారని పేర్కొంది. సంక్షేమ పథకాలకు కోర్టు వ్యతిరేకం కాదని, ప్రజాధనం చెల్లింపుల్లో ప్రాధాన్యం ఉండాలన్నదే తమ ఉద్దేశమని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చట్టబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రుణాలు చేసి మిగతా 2లో..

# పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పడకూడదు

- సీబీఎస్ఈ విధానాన్ని ప్రవేశపెట్టడంలో తప్పు లేదు
- దాన్ని అమలు తీరుపైనే ఆందోళన కలుగుతుంది
- సీబీఎస్ఈ త్రిభాషా విధానంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు
- నీట్ నిరసనలపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం
- పోలీసుల చర్యలపై విచారణ కమిటీ ఏర్పాటు



న్యూఢిల్లీ,ఆగస్ట్20(ప్రజాజ్యోతి): సీబీఎస్ఈ త్రిభాషా విధానంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విధానం వల్ల పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పడకూడదని పేర్కొంది. 9వ తరగతి విద్యార్థులు మూడు భాషలను అభ్యసించడాన్ని తప్పనిసరి చేస్తూ సీబీఎస్ఈ తీసుకొచ్చిన విధానం వల్ల తలెత్తే సమస్యలకు పరిష్కారం కనుగొనాల్సిన అవసరాన్ని ప్రస్తావించింది. త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టడంలో తప్పు లేదని, అయితే దానిని అమలు చేస్తున్న తీరుపైనే పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారని తెలిపింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సూర్య కాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ వి. మోహనాలతో కూడిన సుప్రీం ధర్మాసనం మిగతా 2లో..

## నైజీరియాలో ఘోర ప్రమాదం

- సోకోటో రాష్ట్రంలో పడవ బోల్తా
- 40 మంది చిన్నారులు మృతి
- మరో 30 మంది కోసం గాలింపు



సోకోటో,ఆగస్ట్20(ప్రజాజ్యోతి): వాయవ్య నైజీరియాలోని సోకోటో రాష్ట్రంలో పడవ బోల్తా పడింది. అధిక లోడుతో వెళ్తున్న బోటు మునిగిపోవడంతో పదుల సంఖ్యలో ప్రయాణికులు గల్లంతయ్యారు. ఈ ఘటనలో ఇప్పటివరకు 40 మంది చిన్నారుల మృతదేహాలను వెలికితీశారు. స్థానిక గజ ఈతగాళ్లు మృతుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. జాతీయ అంతర్గత జలమార్గాల అథారిటీ ఏరియా మేనేజర్ అబ్దుల్కాదిర్ యూసుఫ్ ఈ విషయాన్ని అంతర్జాతీయ మీడియాతో ధ్రువీకరించారు."ఈ ప్రమాదంలో ఇప్పటివరకు సుమారు 40 మంది చిన్నారుల మృతదేహాలను వెలికితీసినట్లు ప్రాథమికంగా ధ్రువీకరిస్తున్నాం" అని యూసుఫ్ అన్నారు. మిగతా 12లో..



### రాజీవ్ జయంతి సందర్భంగా

# కాంగ్రెస్ నివాళి

- వీర్‌భూమి వద్ద నివాళి అర్పించిన సోనియా కుటుంబం
- ఎక్స్ వేదికగా రాజీవ్‌ను స్మరించుకున్న ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,ఆగస్ట్20(ప్రజాజ్యోతి): భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు గురువారం ఘన నివాళులు అర్పించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ఆయనకు అంజలి ఘటించారు. వారంతా రాజీవ్ గాంధీ స్మారక చిహ్నమైన వీరభూమిని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ షేర్ చేసింది.ఈ సందర్భంగా ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ కృషి ఎప్పటికీ స్మరించబడుతుందని కాంగ్రెస్ పేర్కొంది. అలాగే, దేశవ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శ్రేణులు మిగతా 2లో..

# మంత్రి పొంగులేటి భారీ అవినీతి

- భూభారతి, 22ఏలో అక్రమాలు!!
- సీఎం రేవంత్ రెడ్డి వివరణ ఇస్తారా?..
- లేక పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇస్తారా?
- చర్చకు సవాల్ చేసిన బీజేపీ నేత ఏలేటి
- తెలంగాణలో దోపిడీ పాలన సాగుతోంది
- నిషేధిత జాబితాకు పొంగులేటిదే బాధ్యత
- పొంగులేటి వెంటనే రాజీనామా చేయాలి
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్

హైదరాబాద్,ఆగస్ట్20: తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భారీ అవినీతికి తెరలేపారని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మంత్రి అవినీతికి సంబంధించి అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని, హౌస్ కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతిపై చర్చకు సిద్ధమా? అంటూ మంత్రి శ్రీనివాస రెడ్డికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం సవాల్ చేశారు. తన సవాల్‌ను స్వీకరిస్తే అసెంబ్లీ మీడియా పాయింట్‌కు రావాలని కోరారు. ఈ మేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌కు ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేరుకున్నారు. ఈ సందర్భంగా మిగతా 2లో..



## తెలంగాణలో 22ఎ సెక్షన్ దుర్వినియోగం

**రాహుల్ గాంధీకి హరీష్ రావు లేఖ**

హైదరాబాద్,ఆగస్ట్20(ప్రజాజ్యోతి): తెలంగాణలో 22ఎ నిషేధిత జాబితా భూముల సెక్షన్ దుర్వినియోగంపై రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో ఊఓఆం అనుమతులున్న వేలాది ప్రైవేటు మిగతా 2లో..

## 22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం..

- కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదు పరిష్కారమే లక్ష్యం
- ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదు
- అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం

హైదరాబాద్,ఆగస్ట్20(ప్రజాజ్యోతి): 22ఏ నిషేధిత భూముల అంశంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించే దిశగా రెవెన్యూ శాఖ చర్యలను మరింత వేగవంతం చేసిందని కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి దరఖాస్తును కేవలం ఒక ఫిర్యాదుగా కాకుండా ఒక బాధ్యతగా తీసుకోవాలని, సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి గారు స్పష్టం చేశారు. నిజమైన హక్కుదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. 22ఏ ఫిర్యాదులకు సంబంధించి ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కు వస్తున్న కాల్స్, వాటి పరిష్కారం, మిగతా 2లో..

## అర్ధరాత్రి బావిలోకి దూసుకెళ్లిన కారు

**ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి**

సిద్దిపేట,ఆగస్ట్20(ప్రజాజ్యోతి): సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కారు అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈవిషాదకర సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం అప్పనపల్లి శివారులో అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. దుబ్బాక మండలంలోని బలవంతాపూర్ గ్రామానికి చెందిన దండుగుల రాజు (30), అతని భార్య భాగ్య (25), కుమారుడు నిహాన్ష్ (4), కుమార్తె శాన్విక (2)తో కలిసి సిద్దిపేట నుంచి తమ స్వగ్రామానికి కారులో వస్తుండగా బుధవారం అర్ధరాత్రి సమయంలో అదుపుతప్పి బావిలో పడిపోయారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది జేసీబీ సహాయంతో బావిలో నుంచి కారును, నలుగురి మృతదేహాలను వెలికితీశారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం దుబ్బాక ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు



చేపట్టారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం చెందడంతో బలవంతాపూర్, అప్పనపల్లి గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## శ్రీనివాసరెడ్డి అక్రమాస్తులు వందకోట్లు

- ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి
- అడ్మిన్ శ్రీనివాసరెడ్డి నివాసంలో సోదాలు
- అరెస్ట్ చేసిన ఎసిబి అధికారులు

హైదరాబాద్,ఆగస్ట్20(ప్రజాజ్యోతి): అక్రమాస్తుల కేసులో ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డిని రంగారెడ్డి ఏసీబీ అధికారులు మిగతా 2లో..



# సంపాదకీయం

## ధరల పెరుగుదలను కంట్రోల్ చేసేదెవరు?


దేశంలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ధరలతో సామాన్యులు అల్లాడి పోతున్నారు. అయినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధరల కట్టడికి కనీస చర్యలు తీసుకోవడం లేదు. ఈ వ్యవహారం తమ పరిధిలోలేదన్నరీతిలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. సొంత ఎజెండాలను ముందుకేసుకుని నడుస్తున్నాయి. ప్రజలు ఏమయితేనేమీ అన్న భావనలో పాలకుల తీరు ఉంది. ఎన్నికలప్పుడు మేనేజ్ చేయడం నేర్చుకున్నవారు ఆ తరవాత ప్రజలను పట్టించుకోవడం లేదు. ఎదుటి పార్టీలను బురిడీ కొట్టించడం, నానాయాగీ చేయడం తప్ప పాలన కట్టుతప్పి పోతోంది. ప్రధానంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఫైన్ రైస్ కిలో బియ్యం ధర 80 రూపాయలకు చేరింది. ఈ ధరలు మరింత పెరుగుతాయని, వందకు చేరుకుంటుందని అంటున్నారు. ఎల్నినోతో ఉత్పత్తి తగ్గిందన్న సాకుతో ధరలు పెంచేశారు. అలాగే ఉప్పులు పప్పులు, నూనెల ధరలు సైతం విపరీతంగా పెరిగాయి. మందుల ధరలు కూడా గుట్టుచప్పుడు కాకుండా పెంచేస్తున్నారు. ఇవన్నీ ఎవరి పరిధిలో ఉందో ప్రజలకు తెలియడం లేదు. ఇక కూరగాయల ధరలు కూడా 60 నుంచి వంద వరకు పలుకుతున్నాయి. అయితే ఎపిలో సబ్సిడీ బియ్యం పథకం ప్రారంభించారు. ఇది పెద్దగా ప్రజామోదం పొందలేదు. పాలకులు సొంత ఎజెండాతో, పార్టీ పరంగా విమర్శలు, ప్రతి విమర్శలతో బిజీగా ఉన్నారు. ఎపిలో అప్పుడే ఎన్నికలు వచ్చాయా అన్న రీతిలో వైకాపా, టిడిపి కూటమి పరస్పర విమర్శలు చేసుకుంటున్నాయి. అసెంబ్లీ నడుస్తున్నా అందులో ధరలపై ఎజెండా లేదు. తెలంగాణలో 22ఎ వ్యవహారం ముదిరింది. ప్రజలను రోడ్డుకీడ్చిన రేవంత్ సర్కార్ వారి నుంచి భూములను లాక్కునే ప్రయత్నంలో ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. మంత్రులంతా వసూళ్లలో పడ్డారని, 30 శాతం కమిషన్ ప్రభుత్వం అని విపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. బిఆర్ఎస్‌ను విమర్శించడంలో కాంగ్రెస్ బిజీగా ఉంది. ఇక బిజెపి వందేమాతరం, డీలిమిటేషన్, కొత్త కార్యవర్గం కూర్పుతో బిజీగా ఉంది. కాంగ్రెస్ పార్టీ బిజెపిని విమర్శించడం, యువతకు క్షమాపణలు చెప్పండి అన్న పనిలో పడింది. మొత్తంగా దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలన్నీ సొంద ఎజెండాతో నడుస్తున్నాయి. అందువల్ల ధరల దాడి వాటికి పట్టడం లేదు. బిజెపి అయితే కేంద్రంలో అధికారంలో ఉన్నా ఈ వ్యవహారాలను చూడడం లేదు. పార్టీలో కొత్త కార్యవర్గం, రానున్న పలు రాష్ట్రాల ఎన్నికలతో తలమునకలుగా ఉంది. తాజాగా నియమించిన నితిన్ నబీన్ టీమ్‌లో మళ్లీ రామ్ మాధవ్‌కు చోటు కల్పించారు.దాదాపు ఆరు సంవత్సరాలుగా బీజేపీకి దూరంగా ఉన్న సిద్ధాంతకర్త రామ్ మాధవ్‌కు ఉపాధ్యక్షుడిగా స్థానం కల్పించగా,14 మంది ఉపాధ్యక్షుల్లో 11 మంది, 18 మంది ప్రధాన కార్యదర్శుల్లో 11 మందికి 'సంఘ్' వాసనలు ఉన్నాయని అంటున్నారు. ఎలాంటి సమాచారాన్ని అయినా సత్వరం ప్రచారం చేయగల, ప్రత్యర్థులపై శక్తి సామర్థ్యాలున్న ఐటీ సెల్ ఇన్‌ఛార్జి అమిత్ మాలవీయను 11సంవత్సరాల తర్వాత ఆ పదవి నుంచి తొలగించడం, దుందుడుకు భాషను ప్రయోగించే తేజస్వి సూర్యలాంటి వారిని తప్పించడం వంటివి జరిగాయి. ఒకప్పుడు వెంకయ్య, సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ, అనంతకుమార్ తదితర దిగ్గజ నేతలతో అలరారిన పార్టీ ఇప్పుడు పేలవంగా తయార వుతోంది. నితీన్ నబీ అధ్యక్షుడు అయ్యాక పార్టీ పెద్దగా ప్రభావశీలంగా కనిపించడం లేదు. గడచిన 12 సంవత్సరాల్లో సాధించిన విజయాలు చెప్పుకోవడానికి ఎప్పుడూ మోడీ ముందుంటారు. అయితే అందులో ధరలు తగ్గించగలిగామని ఎప్పుడూ చెప్పలేదు. ధరలపై సమీక్షకు పెద్దగా సమయం కేటాయించ లేదు. తాజాగా ఇప్పుడు దిమాగీ నక్సల్స్ మాటతో మళ్లీ కొత్త చర్చ లేపారు. అయితే మోదీ ఆ పదానికి నిర్వచనం ఇవ్వలేదు. 12 ఏళ్లు నిరాఘాటంగా పాలించిన అనుభవంతో దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పెద్దగా చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. కేవలం ఎన్నికలు, గెలుపు అన్న ధోరణిలో పాలనసాగిస్తున్నారు. ఈ క్రమంలో పరిశీలిస్తే పాలక పార్టీలు ఏవీ కూడా ధరల గురించి మాట్లాడడం లేదు. 80కి కిలో బియ్యం కొనడమెలా ఆలోచించడం లేదు. జిఎస్టీ వసూళ్లు పెరుగుతున్నాయా లేదా అన్నది చూసుకుంటూ మురిసిపోతున్నారు. ప్రజల విషయంలో ఇప్పటికైనా ఆలోచన చేయాలి. ధరల పెరుగుదలను అరికట్టడమెలా అన్నదానిపై దృష్టి సారించాలి. లేకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యంగా మార్కెట్ మారిపోవడం ఖాయం.

### శ్రీనివాసరెడ్డి అక్రమాస్తులు వందకోట్లు

మొదటిపేజీ తరువాయి..

గురువారం అరెస్ట్ చేశారు. అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మరికాసేపట్లో శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరుస్తామని అన్నారు. ఈ సందర్భంగా అతడి ఆస్తులకు సంబంధించిన ప్రెస్ నోట్‌ను ఏసీబీ అధికారులు విడుదల చేశారు. శ్రీనివాస్‌రెడ్డి నివాసం, కార్యాలయంతో పాటు మరో ఐదు ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు జరిపిందని వివరించారు. ఈ సోదాల్లో భారీగా ఆస్తులు, నగదు, బంగారం, బ్యాంక్ బ్యాలెన్స్ గుర్తించినట్లు తెలిపింది. కర్మన్‌ఘాట్‌లో రెండు రెసిడెన్షియల్ ఎ÷-లాట్లు.. వీటి విలువ రూ. 2.63 కోట్లు ఉంటుందని పేర్కొంది. అలాగే కర్మన్‌ఘాట్‌లో ఉ?3 పెంట్‌హౌస్.. దీని విలువ రూ. 1.61 కోట్లు ఉంటుందని చెప్పింది. యాచారం మండలం నల్లవెల్లి గ్రామంలో 10 ఎకరాల వ్యవసాయ భూమితోపాటు వివిధ ప్రాంతాల్లో 8 ఓపెన్ ఎ÷-లాట్లు ఉన్నట్లు గుర్తించామని వివరించింది. నరేంద్ర బార్ అండ్ రెస్టారెంట్‌లో రూ. 86 లక్షల పెట్టుబడి పెట్టినట్లు ఈ సోదాల్లో గుర్తించామని పేర్కొంది. ఈ సోదాల్లో రూ. 4 లక్షల నగదు, బ్యాంక్‌లో రూ. 8.60 లక్షల బ్యాలెన్స్ ఉందని స్పష్టం చేసింది.క 680 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపింది. నాలుగు ఫోర్ వీలర్లు, మూడు టూ వీలర్లు.. మొత్తం 7 వాహనాలు ఉన్నాయని వెల్లడించింది. ఈ వాహనాల విలువ సుమారు రూ. 59 లక్షలు ఉంటుందని పేర్కొంది. ఇంట్లో రూ. 11 లక్షల విలువైన వస్తువులు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లు ఉన్నాయని.. వాటిని సీజ్ చేశామంది. బ్యాంకులో 46 తులాల బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకున్నట్లు గుర్తించారు.

÷-రీనివాస్‌రెడ్డి ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ. 6.87 కోట్లు ఉందని.. బహిరంగ మార్కెట్లో వీటి విలువ వందల కోట్ల రూపాయిలు ఉంటుందని అంచనాకు వచ్చినట్లు తెలిపింది. ఈ మేరకు విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో ఏసీబీ వివరించింది. గతంలోనూ.. 2009లో శ్రీనివాస్‌రెడ్డిపై ఆదాయానికి మించిన ఆస్తులు కేసు నమోదు చేసినట్లు గుర్తు చేసింది. అప్పట్లో మహేశ్వరం మండలంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారని ఏసీబీ అధికారులు వివరించారు.



## మంత్రి పొంగులేటి భారీ అవినీతి

మొదటిపేజీ తరువాయి..

తన సవాల్‌పై చర్చకు రావాలని మంత్రిని ఏలేటి మరోసారి డిమాండ్ చేశారు. తాను మధ్యాహ్నం 2 గంటల వరకు ఇక్కడే ఉంటానని, శ్రీనివాస రెడ్డి రావాలని డెడ్ లైన్ విధించారు. ఈ సందర్భంగా భూభారతి, 22ఏలో అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఫీనిక్స్, రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థలకు భూ బదలాయింపులు జరిగాయని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రజల భూములను లాక్కున్నారని మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. పొంగులేటి వచ్చి వివరణ ఇచ్చే వరకు తాను కదిలేది లేదని తేల్చి చెప్పారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి వివరణ ఇస్తారా? లేక పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇస్తారా? అంటూ సూటిగా ప్రశ్నించారు.

అసెంబ్లీ మీడియా పాయింట్‌కు ఎవరొచ్చినా సరే తన వద్ద ఉన్న ఆధారాలను అందిస్తానని మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఎవరు చెప్తే భూములను నిషేధిత జాబితాలో పెట్టారో మంత్రి పొంగులేటి చెప్పాలన్నారు. తెలంగాణలో ప్రజాపాలన లేదని.. దోపిడి పాలన ఉందని విమర్శించారు. భూదందాలు చేస్తూ ప్రజల భూములను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో చేరిందన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా నడిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పడం సిగ్గు చేటని ఎంపీ అన్నారు. అధికారులను బాధ్యులుగా చేయడం కాదని.. దీనికి ఆదేశించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 22 ఏ జాబితాను బహిర్గతం చేయాలన్నారు. ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 22 ం భూములపై సీబీఐ విచారణకు ఆదేశించాలని.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. భూములు నిషేధిత జాబితాలో పెట్టారని స్వయంగా మంత్రి కోమటిరెడ్డి బహిరంగ వ్యాఖ్యలు చేశారని అన్నారు. తెలంగాణలో భూముల పేరుమీద కుంభకోణాలు, సెటిల్మెంట్, దందాలు బయట పడుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో భూములు కాజేయాలని చూస్తే రేవంత్ రెడ్డి పీసీసీగా ఉండి పోరాటం చేశారని.. భూములు కాపాడుతామని చెప్పారని గుర్తుచేశారు. ధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రేవంత్ అన్నారని లక్ష్మణ్ తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో 22 లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో అంటే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలోకి నెట్టిందని విమర్శించారు. వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని మంత్రులు దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రజల ఆస్తులు భద్రంగా ఉండాలంటే ఆర్మీని దింపాలని ఇటీవల హైకోర్టు వ్యాఖ్యలు చేసిందన్నారు. ఎవరి ఇళ్లు ఎప్పుడు నిషేధిత జాబితాలోకి వెళ్తుందో అని ప్రజలు భయపడుతున్నారని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

### బంగ్లాదేశ్ అధ్యక్షుడిగా మీర్జా ఫఖ్రూల్

మొదటిపేజీ తరువాయి..

సాధించారు. ఆయన ప్రత్యర్థి, 11 పార్టీల ప్రతిపక్ష కూటమి మద్దతుతో బరిలోకి దిగిన ఒలీ అహ్మద్‌కు 88 ఓట్లు వచ్చాయి. అయితే దాదాపు 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్ అధ్యక్ష ఎన్నికలు జరిగాయి. బంగ్లాదేశ్ ఎన్నికల ప్రధాన కమిషనర్ ఏఎస్ఎం నాసిర్ ఉద్దీన్ పర్యవేక్షణలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అధ్యక్ష ఎన్నిక నిర్వహించారు. మొత్తం 343 మంది పార్లమెంట్ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఎన్నికల ప్రధాన కమిషనర్ ఆలంగీర్‌ను విజేతగా ప్రకటించారు.

### ధాన్యం బకాయిల ఎగవేత

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధాన్యం బకాయిలను మిల్లర్లు ఉద్దేశపూర్వకంగా నిలిపివేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అంతేకాకుండా, ధాన్యం లావాదేవీల్లో అక్రమ మార్గాల్లో నిధులు సమీకరించడం.. హవాలా రూపంలో డబ్బులు సంపాదించడం వంటి ఆరోపణలు కూడా మిల్లర్లపై ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయా మిల్లర్ల ఆస్తులు, బ్యాంకు లావాదేవీలు, ఆర్థిక వ్యవహారాలు, ధాన్యం కొనుగోళ్లు?మిల్లింగ్‌కు సంబంధించిన రికార్డులపై సమగ్రంగా దర్యాప్తు చేయాలని ఈడీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

### తెలంగాణలో 22ఎ సెక్షన్ దుర్వినియోగం

మొదటిపేజీ తరువాయి..

ఆస్తులను 22ం జాబితాలో పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖలో 30 శాతం వసూళ్ల దందా సాగుతుంది. నిషేధిత జాబితా నుంచి ఆస్తులు తొలగించుకోవడానికి దళారులు 30? కమీషన్లు డిమాండ్ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. 22ంపై తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. దీనిపై వెంటనే స్వతంత్ర విచారణకు రేవంత్ ప్రభుత్వం ఆదేశించాలి. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు అని లేఖలో పేర్కొన్నారు.

### రాజీవ్ జయంతి సందర్భంగా
## కాంగ్రెస్ నివాళి

మొదటిపేజీ తరువాయి..

నేడు మాజీ ప్రధాని జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎక్కడికక్కడ రాజీవ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మరోవైపు రాజీవ్ గాంధీకి ప్రధాని నరేంద్ర మోదీ కూడా నివాళులు అర్పించారు. సద్భావనా దివస్ సందర్భంగా ఆయనను మోదీ స్మరించుకున్నారు. 'భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు' అంటూ ఎక్స్ వేదికగా మోదీ పోస్టు చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నేడు సద్భావనా దివస్ జరుపుకుంటారు. ఇందులో జాతీయ ఐక్యత, శాంతి, సామరస్యం, యువతపై దృష్టి, లౌకికవాదం వంటి అంశాలు ఉన్నాయి. విభిన్న వర్గాల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, కుల, మత, జాతి భేదాలకు అతీతంగా సోదరభావాన్ని పెంపొందించడం.. ఆధునిక, సమ్మిళిత దేశ నిర్మాణానికి దోహదపడేలా భారతీయ యువతను ప్రేరేపించడం వంటివి రాజీవ్ గాంధీ దార్శనికతలో భాగం. అంతేకాకుండా, భిన్నత్వంలో ఏకత్వం అనే భారతదేశ సంప్రదాయాలు, విలువలను నిలబెట్టడానికి ఆయన కృషి చేశారు. కాగా, ఇందిరా గాంధీ హత్య అనంతరం 1984వ సంవత్సరంలో భారతదేశానికి 40 ఏళ్ల వయసులో రాజీవ్ గాంధీ 6వ ప్రధానమంత్రి అయ్యారు.

## పథకాలకు చట్టబద్ధత ఏంటి?

మొదటిపేజీ తరువాయి..

సంక్షేమ పథకాలను అమలు చేస్తారా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. భూ సేకరణలో భూమిని కోల్పోయిన బాధితులు కోర్టు ధిక్కరణ కేసులు వేస్తున్నారని, అధికారులు కోర్టులకు వచ్చి చెల్లింపులకు నిధుల కొరత ఉందని చెబుతున్నారని తెలిపింది. ఆర్టీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల్లోకి తీసుకువచ్చి ఆ లాభాలను సంక్షేమ పథకాలకు వెచ్చించవచ్చంది. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై స్టే





తొలగించాలన్న ప్రభుత్వ విజ్ఞప్తి నేపథ్యంలో సమగ్ర విచారణ చేపట్టాల్సి ఉందంటూ గురువారానికి వాయిదా వేసింది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు సంబంధించి ప్రభుత్వం 2014 నుంచి జారీ చేసిన 8 జీవోలను సవాల్ చేస్తూ న్యాయవాది విజయ్ గోపాల్ వ్యక్తిగత హోదాలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ మరోసారి విచారణ చేపట్టారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ మహమ్మద్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ పిటిషన్ విచారణార్హం కాదని, ప్రభుత్వం నుంచి తప్పు ఉంటే పిటిషన్‌ల ద్వారా నిలదీయవచ్చని, ఇది బాల్య వివాహాలను అరికట్టడానికి, బాలికా విద్యను ప్రోత్సహించడానికి అమలు చేస్తున్న సంక్షేమ పథకమన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు అమల్లో ఉన్నాయన్నారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ పథకాల అమలుకు చట్టబద్ధత గురించి చెప్పాలని, ప్రభుత్వ జీవోలు, ఆర్థిక శాఖ అనుమతులు సరిపోతాయా అంటూ ప్రశ్నించగా అదనపు ఏజీ సమాధానమిస్తూ పథకం కోసం బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తున్నారని, దాన్ని శాసనసభ ఆమోదిస్తుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. పిటిషనర్ వాదనలు వినిపిస్తూ కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి చట్టబద్ధమైన అనుమతులు లేకుండా నిధులు వినియోగించరాదన్నారు. ఏఏజీ వాదనలు కొనసాగిస్తూ కౌంటరు దాఖలు చేశామని, ప్రస్తుతం పిటిషనర్ లేవనెత్తిన అంశాలపై సమగ్ర కౌంటర్ దాఖలు చేస్తామని, స్టే ఎత్తివేయాలని కోరగా న్యాయమూర్తి స్పందిస్తూ దీనిపై సమగ్రంగా విచారించాల్సిన అవసరం ఉందంటూ విచారణను నేటికి వాయిదా వేశారు.

## 22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం..

మొదటిపేజీ తరువాయి..

ఏయే సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి, వచ్చిన కాల్స్‌కు ఎలాంటి సమాచారం అందిస్తున్నారు తదితర అంశాలపై బుధవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు సమీక్షించారు. నాలుగు జిల్లాల్లో 22ఏ అంశంపై ప్రస్తుత పరిస్థితి, దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 400 కాల్స్ వచ్చినట్లు ఈ సందర్భంగా అధికారులు మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేసి వదిలేయకుండా, దరఖాస్తుదారుడి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత తహసీల్దార్, ఆర్డీవో, సబ్‌రిజిస్ట్రార్ తదితర అధికారులకు పంపించాలని ఆదేశించారు. ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు దాని పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఉల్ సెంటర్ నుంచి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు స్వీకరించిన అధికారులు తక్షణమే



స్పందించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుపై నిజానిజాలను నిర్ధారించి, దరఖాస్తుదారు పేర్కొన్న సమస్య వాస్తవమా? భూమి 22ఏ జాబితాలోకి ఎందుకు వచ్చింది? దరఖాస్తుదారుడికి అర్హత ఉందా? అనే అంశాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. పరిశీలన అనంతరం స్పష్టమైన కారణాలతో నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యను చెప్పిన తర్వాత పరిష్కారం కోసం మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఇప్పటికే సబ్‌రిజిస్ట్రార్లు, తహసీల్దార్లు, ఆర్డీవోలు, కలెక్టర్ల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులతో పాటు, గడచిన రెండు మూడు రోజుల్లో కొత్తగా వచ్చిన దరఖాస్తులను కూడా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఇకపై కొత్తగా వచ్చే దరఖాస్తులు పెండింగ్‌లో పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. 2ఏ సమస్య పరిష్కారాన్ని ప్రత్యేక టాస్క్‌గా తీసుకుని అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన వ్యక్తి తన సమస్య పరిష్కారమవుతుందనే నమ్మకంతో బయటకు వెళ్లాలి. వచ్చిన దరఖాస్తును మరో కార్యాలయానికి పంపించి చేతులు దులుపుకోకండి. చివరి వరకు పర్యవేక్షించండి. మీ పనితీరుతో ప్రజల అభిమానాన్ని చూరగొనండి' అని అధికారులకు సూచించారు. అధికారులు సొంత నిర్ణయాలతో ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని, ప్రభుత్వ ఆలోచనలు, విధానాలకు అనుగుణంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

## పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పడకూడదు

మొదటిపేజీ తరువాయి..

అభిప్రాయపడింది. "త్రిభాషా విధానంపై విద్యార్థులకు ఉన్న సమస్యలలో కొన్నింటిని పునఃపరిశీలించాలి. ఎప్పటికైనా త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టాల్సిందేనన్న విషయంలో ఎలాంటి సందేహం లేదు. అందులో తప్పు కూడా ఏమీ లేదు. కానీ త్రిభాషా విధానం అమలులో ఎదురవుతున్న ఆటంకాలు, సమస్యలకు పరిష్కారం కనుక్కోవడంపై దృష్టి సారించాలి. అందుబాటులో ఉన్న భాషా ఎంపికలకు సంబంధించి తగిన మానవ వనరుల వ్యవస్థను ఎలా నిర్మించాలనేది పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలలో ఒకటి. ఒకవేళ ఆరో తరగతిని త్రిభాషా విధానానికి ప్రారంభ దశగా ఎంచుకున్నట్లయితే ఈ ఏడాది ఆరో క్లాస్ విద్యార్థులకు కొంత వెసులుబాటు కల్పించాలి. వచ్చే ఏడాది నుంచి త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టాలి. అంతేకాకుండా ఈ విధానాన్ని అసలు 6వ తరగతి నుంచి ప్రారంభించాలా? లేక ప్రాథమిక స్థాయిలోనే 3 లేదా 4వ తరగతి నుంచే అమలు చేయాలా? అనే విషయాన్ని కూడా పునరాలోచించాలి." అని కేంద్రం తరఫున వాదిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటికు ధర్మాసనం తెలిపింది. ఇంగ్లీష్‌ను మాతృభాషగా పరిగణించాలా? విదేశీ భాషగా పరిగణించాలా? అనేది కూడా ఒక ఆందోళనకరమైన అంశమని సుప్రీంకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. భారత ప్రభుత్వం తరఫున, సీబీఎస్ఈతో పాటు ఇతర విద్యా బోర్డులలో ఏం జరుగుతుందో కూడా మీరు (కేంద్రం తరఫున వాదిస్తున్న ఐశ్వర్య భాటినుద్దేశించి) గమనించాలని కోరింది. సీబీఎస్ఈ త్రిభాషా విధానం అమలు సముచితంగా జరిగేలా చూసుకోవాలని సూచించింది. ఈ విషయంలో పిల్లలపై ఎలాంటి ఒత్తిడి పడాలని తాము కోరుకోవడం లేదన్నారు. జులై 1 నుంచి 9వ తరగతి విద్యార్థులు రెండు భారతీయ భాషలతో సహా మొత్తం మూడు భాషలను తప్పనిసరిగా అభ్యసించాలన్న సీబీఎస్ఈ విధానాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై అత్యున్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ విచారణ ప్రారంభంలో కొంతమంది పిటిషనర్ల తరపున హాజరైన సీనియర్ న్యాయవాది ఆనంద్ గ్రోవర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశం మూడు భాషలకు సంబంధించినదని, తమ ఆందోళన ప్రధానంగా ఆరో తరగతి విద్యార్థుల గురించేనని ధర్మాసనానికి తెలిపారు. 6- 8వ తరగతుల వరకు పాఠ్యప్రణాళికను రూపొందించే అధికారం లేదా పరిధి సీబీఎస్ఈకి లేదని, ఆ బాధ్యత ఎన్‌సీఈఆర్‌టీకి ఉంటుందని పేర్కొన్నారు. త్రిభాష బోధన కోసం అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉండాలని గ్రోవర్ అన్నారు. "సీబీఎస్ఈ ఏదైనా భాషను ప్రవేశపెడుతున్నట్లయితే ఉపాధ్యాయుల కోసం కూడా ప్రణాళిక కలిగి ఉండాలి. అది వారి బాధ్యతే. పాఠశాలలు తప్పులు చేస్తే వాటిని నిలదీస్తాం. సీబీఎస్ఈ 23 భాషల ఎంపిక అవకాశాలను కల్పించింది. ప్రాంతీయ భాషల పట్ల మనకు ఎలాంటి న్యూనతా భావం ఉండకూడదు. ఇతర భాషల మాదిరిగానే మనం ఈ భాషలన్నింటినీ గౌరవించాలి. త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టినప్పుడు కొన్ని సందేహాలు కలగడం సహజం. త్రిభాషా విధానం అమలులో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు సిఫార్సులు చేయడానికి, పరిష్కారాలను కనుగొనడానికి మేమే స్వయంగా ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తాం. లేదంటే ప్రభుత్వాన్ని ఒక కమిటీని ఏర్పాటు చేయమని కోరుతాం." అని సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలకు కేంద్రం తరఫున వాదిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి బదులిచ్చారు. తాము విద్యార్థులకు సాధ్యమైనంత మద్దతు ఇవ్వాలనుకుంటున్నామని తెలిపారు. ఈ విషయంలో వేలాది మంది నిపుణులను సంప్రదించినట్లు పేర్కొన్నారు. "దేశంలోని విద్యా బోర్డులలో సీబీఎస్ ఒకటి. మొత్తం 7.5 లక్షల పాఠశాలల్లో సుమారు 33,000 స్కూల్స్ దీని పరిధిలో ఉన్నాయి. దేశంలోని పాఠశాలల్లో సుమారు 4.45 శాతం సీబీఎస్ఈ పాఠశాలలే. వీటిలో 99.19 శాతం పాఠశాలలు ఇప్పటికే రెండు స్థానిక భాషల విధానాన్ని పాటిస్తున్నాయి. భాష అనేది ఒక సంస్కృతికి వాహకం." అని ఐశ్వర్య పేర్కొన్నారు. అయితే ఐశ్వర్య భాటి 'స్థానిక' అనే పదం వాడడంపై తనకు వ్యక్తిగతంగా తీవ్ర అభ్యంతరం ఉందని న్యాయమూర్తి జస్టిస్ బాగ్చీ పేర్కొన్నారు. ఈ పదంలో వలసవాద ఛాయలు ఉన్నాయని, అందుకు బదులుగా దేశీయ అనే పదాన్ని వాడాలని సూచించారు. విధాన రూపకర్తలు తాము ఉపయోగించిన పదాల పట్ల స్పృహతో ఉండాలని అభిప్రాయపడ్డారు.

మరోవైపు నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి వ్యతిరేకంగా చలో పార్లమెంట్ చేపట్టిన ఆందోళనకారులపై పోలీసులు బలప్రయోగం చేశారనే ఆరోపణలపై విచారణ జరిపేందుకు సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం ఐదుగురు సభ్యులతో కూడిన అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయమాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనతో కూడిన ధర్మాసనం ఈ మేరకు నిర్ణయించింది.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (LA) విభాగం
కలెక్టరేట్: మహబూబ్‌నగర్
ఫారం - VII,
రూఢీ ప్రకటన
(2013 యొక్క చట్టం-30 యొక్క 19(1) సెక్షన్ మరియు నిబంధన-25 యొక్క ఉప నిబంధన (1) చూడండి)

No. Rev/G1/LAG/0007/2026-G-Section తేది: 30.07.2026

ఇది ఇలా ఉండగా మహబూబ్‌నగర్ జిల్లా, భూత్‌పూర్ మండలం యొక్క మద్దిగట్ల గ్రామంలోని ఎక.4.15½ గుంటలు యొక్క మొత్తం విస్తీర్ణ భూమి ప్రజాప్రయోజనం నిమిత్తం, మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం క్రింద ఘనపూర్ బ్రాంచ్ కాల్వ యొక్క కమాలుద్దీన్ మేజర్‌పై మైనర్-14R యొక్క తవ్వకం కొరకు అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ వారు ఉద్దేశించివున్నారు.

కాబట్టి మహబూబ్‌నగర్ జిల్లా యొక్క భూత్‌పూర్ మండలం యొక్క మద్దిగట్ల గ్రామంలోని పై సదరు ప్రాజెక్ట్ కొరకు సేకరణ క్రింద ప్రామాణిక కొలత యొక్క ఎక.4.15½ గుంటలు ఎక్కువ లేదా తక్కువగా కొలత భూ భాగానికి రూఢీ ప్రకటన చేయబడింది. దాని సవివర వివరణ ఈ క్రింది విధంగా:

గ్రామం : మద్దిగట్ల మండలం : భూత్‌పూర్ జిల్లా : మహబూబ్‌నగర్

| క్ర. సం. | సర్వే నెం. | మెట్ట/ ఐ.డి/ తరి | భూమి రకం | సేకరణక్రింద ప్రతిపాదిత ఏరియా (ఎ.లలో) ఎక.గుం. | ఆసక్తి గల వ్యక్తి పేరు మరియు చిరునామా | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | కట్టడాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 444 | మెట్ట | పట్టా | 0.14 | లక్ష్మయ్య తండ్రి: సాయన్న | 534 | VB | 445 | 450 | - | - |
| 2 | 534 | ID | పట్టా | 0.09 | లక్ష్మయ్య తండ్రి: సాయన్న | 530 | 444 | 445 | 549 | - | - |
| 3 | 534 | ID | పట్టా | 0.22 | కె.వెంకటరెడ్డి తండ్రి: సాయిరెడ్డి | 530 | 444 | 445 | 549 | వేప -6 | - |
| 4 | 534 | ID | పట్టా | 0.22 | కె.సుగుణ భర్త: ప్రతాప్‌రెడ్డి | 530 | 444 | 445 | 549 | ఈత -1 | - |
| 5 | 535 | ID | పట్టా | 0.17 | బొలిశెట్టి అశోక్ తండ్రి: మల్లయ్య | 536 | 549 | 534 | 246 | టేకు -1 | - |
| 6 | 535 | ID | పట్టా | 0.17 | సాదే జంగయ్య తండ్రి: పెద్ద వీరయ్య | 536 | 549 | 534 | 246 | చింత -1 | - |
| 7 | 546 | ID | పట్టా | 0.36 | కె.విజయమ్మ భర్త : కె.రవీందర్ రెడ్డి | 545 | 548 | 535 | 561 | మునగ -1 | చిన్న టీన్ షెడ్ రెండు గదుల ఇల్లు & కొలను-1 |
| 8 | 560 | ID | పట్టా | 0.00 ¼ | కుంట (శిఖం) | 543 | 553 | 545 | 561 | - | - |
| 9 | 559 | మెట్ట | పట్టా | 0.0 ¼ | కుమ్మకుల్ల వనజ భర్త రాజ్‌కృపాకర్ రెడ్డి | - | - | - | - | - | - |
| 10 | 554 | ID | పట్టా | 0.12 | 1) కుమ్మకుల వనజ భర్త రాజ్‌కృపాకర్ రెడ్డి 2) కుర్వ బీరయ్య తండ్రి: మునలయ్య | 559 | VB | 553 | 555 | టేక్-2 వేప-1 | - |
| 11 | 554 | ID | పట్టా | 0.13 | ఉద్దిగడ్డ చందయ్య తండ్రి: బీరయ్య | 559 | VB | 553 | 555 | - | - |
| 12 | 554 | ID | పట్టా | 0.07 | ఖానాపూర్ లక్ష్మమ్మ భర్త: ఖానాపూర్ వెంకటేశ్ | 559 | VB | 553 | 555 | - | - |
| 13 | 554 | ID | పట్టా | 0.06 | గుల్లకాడి సత్తెయ్య తండ్రి: చంద్రయ్య | 559 | VB | 553 | 555 | - | - |
| | మొత్తం : | | | 4.15½ | | | | | | | |

2013 నాటి చట్టం నం. 30లోని సెక్షన్ 15 ప్రకారం, సంబంధిత వ్యక్తుల అభ్యంతరాలను విన్న తర్వాత మరియు తగిన విచారణ జరిపిన తర్వాత ఈ ప్రకటన చేయబడింది. భూసేకరణ కారణంగా ఏ కుటుంబాలకూ పునరావాసం కల్పించాల్సిన అవసరం లేదు.

భూసేకరణ చేపట్టబడిన భూమిలో, బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనియెడల స్వీకరించబడవు.

ఈ భూమికి సంబంధించిన ప్లాన్‌ను మహబూబ్‌నగర్‌లోని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ LA R&R, యూనిట్-II, నీటిపారుదల ప్రాజెక్ట్ కార్యాలయంలో ఏ పని దినంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

సం/-.స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ LA R&R యూనిట్-II ఇరిగేషన్ ప్రాజెక్ట్, మహబూబ్‌నగర్
సం/- అదనపు కలెక్టర్ (రెవెన్యూ), మహబూబ్‌నగర్
సం/-. కుమ్మగుప్తా IAS జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్

DIPR RO.NO: 721/LA/PP/Advt/Pub/2026-27

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**జన్నారం, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందు నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం రోజున భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నందు నాయక్ మాట్లాడుతూ 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన, ఆధునిక భారత నిర్మాణానికి బాటలు వేసిన గొప్ప వ్యక్తి భారతరత్న అవార్డు గ్రహీత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. అంతేకాకుండా టెలికాం రంగ అభివృద్ధి, విద్యావ్యవస్థను బలోపేతం,సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.

స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు ఎంతో కృషి చేశారని, ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అజ్మీరా నందునాయక్, పట్టణ అధ్యక్షులు మంద రాజేష్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం,జిల్లా ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఇస్సాక్, ముజాఫర్ అలీ ఖాన్,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మోహన్ రెడ్డి,ఎస్.సి సెల్ అధ్యక్షులు మామిడి పెల్లి ఇందయ్య, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కుదిరే వెంకన్న, సీనియర్ నాయకులు మచ్చ శంకరయ్య,ముత్యం సతీష్, సుధాకర్ నాయక్, దూమల్ల రమేష్,షాకిర్, అరే శిరీష్,నర్సింగ్ రావు,బండారి స్వామి, గోవింద్, భాస్కర్,ధర్మ నాయక్,దూమల్ల ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి







**మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజా జ్యోతి) :** భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మంచిర్యాల నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సీసీసీ కార్నర్ చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి రాజీవ్ గాంధీ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దేశ అభివృద్ధి, ఆధునిక సాంకేతిక రంగంలో రాజీవ్ గాంధీ చేసిన కృషిని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, టీపీసీసీ సభ్యులు, నస్పూర్ పట్టణ ఇన్‌చార్జి నూకల రమేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలి

**- మంచిర్యాలలో జనగణన ప్రతుల దహనం**
**- ఐబీ చౌరస్తాలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన**





**మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజాజ్యోతి) :** జనగణనలో ఓబీసీ కాలమ్‌ను చేర్చాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణన ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ.. జనగణనలో బీసీ కులగణన చేపడతామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించి, ఇప్పుడు ఆ హామీని విస్మరిస్తున్నారని ఆరోపించారు. 2025 ఏప్రిల్ 1న కేంద్ర క్యాబినెట్ సమావేశంలో దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపడతామని ప్రకటించినప్పటికీ, కుటుంబాల తొలి దశ లెక్కింపులోనే ఓబీసీ కుటుంబాలను చేర్చాలన్న డిమాండ్‌ను పట్టించుకోలేదన్నారు. రెండో దశలో కులగణన చేపడతామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, జనగణనలోనే ఓబీసీ వివరాలను నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కులగణన నిర్వహిస్తే ప్రస్తుతం అమలులో ఉన్న రిజర్వేషన్లను పెంచాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే ఓబీసీల విషయంలో వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచాలనే డిమాండ్ ముందుకు వస్తుందనే భయంతోనే కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా బీసీల ఉద్యమ ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి జనగణనలో ఓబీసీ కాలమ్‌ను చేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా బీసీ సంఘాల ఆధ్వర్యంలో మరింత విస్తృత ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. అనంతరం జనగణన ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు, ప్రజావాణి సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ వర్మ, తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మంచర్ల సదానందం, సీనియర్ న్యాయవాది కర్రె లచ్చన్న, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా ప్రతినిధి మహమ్మద్ లతీఫ్, న్యాయవాది సురేందర్ చారి, బీసీ నాయకులు చంద్రగిరి చంద్రమౌళి, పెద్దల చంద్రకాంత్, అంకం సతీష్, పడాల శివతేజ, ఆరందుల రాజేశం, బూర రవీందర్, బొంగోని విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

### బుగ్గారం ఎంపియుపిఎస్ పాఠశాలలో

# డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు



**నేరడిగొండ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని బుగ్గారం గ్రామంలో గల ఎంపీయూపీఎస్ 'బి' పాఠశాలలో గురువారం విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ (మత్తు పదార్థాల నిరోధక) అవగాహన కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. నేటి యువత, విద్యార్థులు దేశానికి వెన్నుముక వంటివారని, అలాంటి వారు మత్తు పదార్థాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. గంజాయి, గుట్కా, సిగరెట్లు, ఇతర డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, లక్ష్య సాధన దిశగా అడుగులు వేసి తమ బంగారు భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసుకోవాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, కుటుంబాలు తీవ్ర ఆర్థిక, సామాజిక ఇబ్బందుల్లో కూరుకుపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. సరదాగా మొదలయ్యే చెడు అలవాట్లు చివరికి జీవితాలనే బలితీసుకుంటాయని హెచ్చరించారు. సమాజంలో ఎక్కడైనా మత్తు పదార్థాల విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే ఉపాధ్యాయులకు కానీ, పోలీసులకు కానీ సమాచారం అందించాలని సూచించారు.

అనంతరం విద్యార్థులందరితో "మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం - ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కాపాడుకుందాం" అంటూ ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా బిగ్గరగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే మెరుగైన విద్య అందుతుంది





### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**లక్ష్మణ చాంద, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే విద్యార్థులకు మంచి విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. బుధవారం రాత్రి కలెక్టర్, లక్ష్మణ చాంద మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను పరిశీలించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సంఖ్య, నేడు హాజరైన వారి వివరాలు, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, విద్య, సౌకర్యాలు, తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ విద్యార్థులకు అన్ని పూటలా మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. అన్ని తరగతులకు సమయానికి సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. పాఠశాల ఆవరణను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన మెరుగైన విద్య అందుతుందని, విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఇంగ్లీషు కథలను చెప్పి, వాటికి సంబంధించి పరీక్ష నిర్వహించారు. పలువురు విద్యార్థులకు పెన్నులను బహుమతులుగా ఇచ్చారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ సరిత, కేజీబీవీ కళాశాల ప్రిన్సిపాల్ నవిత ఇతర అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలపై ఎం పీ, ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి

### మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 20, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ సీసీఐ పరిశ్రమ పునఃప్రారంభం అంశంపై కేం ద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని మాజీ మంత్రి జోగు రామన్న డిమాండ్ చేశారు. సీసీఐ సాధ న సమితి నాయకులు స్థాని క ఎంపీ, ఎమ్మెల్యేలను నేరు గా కలిసి పరిశ్రమ పునః ప్రా రంభం కోసం విజ్ఞప్తి చేసినప్పటికీ, ఈ విషయాన్ని కేం ద్ర ప్రభుత్వం దృష్టికి ఎందు కు తీసుకెళ్లడం లేదని ఆయ న ప్రశ్నించారు. సీసీఐ పరిశ్ర మ పునఃప్రారంభం కోసం సీ సీఐ సాధన సమితి ఆధ్వ ర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారా నికి 12వ రోజుకు చేరుకు న్నాయి. ఈ సందర్భంగా సు భాష్‌నగర్‌కు చెందిన యువ త దీక్షా శిబిరంలో పాల్గొన గా, మాజీ మంత్రి జోగు రా మన్న శిబిరాన్ని సందర్శించి దీక్షాదారులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడు తూ సీసీఐ పరిశ్రమ పునః ప్రారంభమైతే సుమారు 6,000 కుటుంబాలకు ప్రత్య క్షంగా, పరోక్షంగా ప్రయోజ నం చేకూరే అవకాశం ఉంద న్నారు. ఇలాంటి కీలకమైన పరిశ్రమను రాజకీయ కోణం లో చూడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. యువత భవిష్యత్తు, స్థానిక ప్రజల ఉపాధి అవకాశాల ను దృష్టిలో పెట్టుకుని ఎం పీ, ఎమ్మెల్యేలు చొరవ తీసు కోవాలని సూచించారు. ఎ న్నికల సమయంలో ఆదిలా బాద్ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి అమిత్ షా సీసీఐ పరిశ్రమను పునః ప్రా రంభిస్తామని చెప్పారా? లేక అది అనుకోకుండా నోటి వెం ట వచ్చిన మాటలా? అనే విషయంపై స్థానిక ఎంపీ, ఎ మ్మెల్యేలు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని జోగు రామన్న డిమాండ్ చేశారు. కేంద్రం దృష్టికి ఈ అంశాన్ని తీసుకె ళ్లి పరిశ్రమ పునఃప్రారంభాని కి కృషి చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నా రు. ఎక్కడ బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తుందోననే రాజకీయ ఆలోచనతో యువత భవి ష్యత్తును పట్టించుకోకపోవ డం సరికాదని, కమిషన్లు వ చ్చే ప్రాజెక్టులపై చూపుతు న్న శ్రద్ధను ఉద్యోగాలు, ఉ పాధి కల్పించే సీసీఐ వంటి పరిశ్రమలపై కూడా చూపా లి" అని జోగు రామన్న అ న్నారు. సీసీఐ పునః ప్రా రం భం కోసం రాజకీయాలకు అ తీతంగా అందరూ కలిసి ఉ ద్యమించాలని ఆయన పి లుపునిచ్చారు. శుక్రవారం టాస్క్ అధ్యయన కేంద్రంలో సీసీఐ సాధన సమితి ఆధ్వ ర్యంలో రౌండ్ టేబుల్ సమా వేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫె సర్ నాగేశ్వరరావు, జస్టిస్ చంద్రకుమార్, జాన్ వెస్లీ, మాజీ ఎంపీ వినోద్, సీపీ ఎం, న్యూ డెమోక్రసీకి చెంది న గోవర్ధన్, నంది రామ య్య, ఫార్వర్డ్ బ్లాక్‌కు చెంది న జోజారెడ్డి తదితరులు హాజరై సీసీఐ పునః ప్రారం భం పై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో దీక్షలో పాల్గొన్న అ న్నెలా వసంత్, ముక్కుల నరేష్, దికొండ అశోక్, శేఖ ర్, షేక్ సలీం, వంశీ, వీలిన్, రాహుల్, ఉషారెడ్డి, దస్తగిరి, సందీప్, కమిటీ సభ్యులు యూనిస్ అక్బాని, ఇజ్జగిరి నారాయణ, కొండ రమేష్, లోకారి పోశెట్టి, వెంకట్ నా రాయణ, ఈశ్వర్ దాస్, జై సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుకుంట గ్రామ రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా పోరాటం





### మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో,ఆ గస్టు 20, (ప్రజా జ్యోతి) :** ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రై తులకు న్యాయం జరిగే వర కూ రైతులకు అండగా ఉం డి పోరాడుతామని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీజిల్లా నాయకులు జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ ఎయి ర్ పోర్ట్ నిర్మాణానికి సంబం ధించిన డీపీఆర్ లో మార్పు లు చేస్తూ స్థానిక రైతులకు తీవ్ర అన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అను కుంటా గ్రామ రైతులు, గ్రామ స్తులు ఆవేదన వ్యక్తం చేశా రు. గురువారం శాంతి నగర్ లోని మాజీ మంత్రి జోగు రా మన్న నివాసానికి చేరుకున్న గ్రామస్తులు ఆయనను కలి సి తమ సమస్యలను వివ రించి, న్యాయం చేయాలని విన్నవించారు. గ్రామస్తులం తా కలిసి ఏయిర్పోర్ట్ నిర్మా ణం పై రైతులకు న్యాయం జరిగేలా చూడాలని జోగు రామన్నకి వినతిపత్రం అం దజేశా రు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడు తూ ఎయిర్ పోర్ట్ నిర్మాణం పై ఇప్పటికీ స్పష్టత ఇవ్వ కుండా అనుకుంటా గ్రామ స్తులను అయోమయం, ఆం దోళనకు గురి చేయడం సరి కాదన్నారు. ఎట్టి పరిస్థితు ల్లోనూ అనుకుంటా రైతు లు, గ్రామస్తులకు అన్యా యం జరగకుండా బీఆర్ ఎస్ పార్టీ అండగా నిలు స్తుందని భరోసా ఇచ్చారు. గతంలో కలెక్టర్ హైమద్ బా బు ఆధ్వర్యంలో నిర్వహిం చిన సర్వే, ప్లానింగ్ ప్రకార మే ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన నిర్ణయా లు తీసుకోవాలని గ్రామస్తు లు కోరుతున్నారని తెలిపా రు. గతంలో రూపొందించిన ప్రణాళికను పక్కన పెట్టి కొ త్తగా అనధికారిక డీపీఆర్ రూపొందించాల్సిన అవస రం ఏమొచ్చిందని ప్రశ్నించా రు. ఎన్నో ఏళ్లుగా ఆదిలా బాద్ పట్టణానికి ఆనుకుని ఉన్న అనుకుంటా గ్రామం సుమారు 800 ఎకరాల వ్య వసాయ భూములపై ఆధా రపడి ఉందని జోగు రామ న్న అన్నారు. ఎయిర్‌పోర్ట్ ని ర్మాణానికి అనుకూలంగా ఉన్న భూములు 68 సర్వే నంబర్‌లో ఉన్నప్పటికీ, వా టిపై స్థానిక ప్రజాప్రతినిధు లు దృష్టి సారించకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏ మిటని ప్రశ్నించారు. స్వలా భం కోసం డీపీఆర్‌ను మా ర్చి రైతుల భూములకు న ష్టం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోప ణలపై పూర్తి స్థాయిలో వాస్త వాలను ప్రజల ముందుకు తీసుకువస్తామని జోగు రా మన్న అన్నారు. రైతుల ప్ర యోజనాలను పక్కన పెట్టి ఎలాంటి నిర్ణయాలు తీసు కున్నా బీఆర్ఎస్ పార్టీ చూ స్తూ ఊరుకోదని స్పష్టం చే శారు. అనుకుంటా గ్రామ రై తులు, గ్రామస్తులకు శాశ్వ త పరిష్కారం లభించే వర కు వారి పక్షాన నిలబడి పో రాడుతామని జోగు రామ న్న హామీ ఇచ్చారు. ఈ కా ర్యక్రమంలో బండి దత్తాత్రి, మంచాల మల్లయ్య, కడద రపు అశోక్, రావుల రమేష్, ఆప్కం భూమయ్య, మోహి న్, రావుల సోమన్న, జక్కు ల సత్యనారాయణ, బండి సాగర్, దూడ రాజేశ్వర్, ముఖ్యర శ్రీను, కమిటీ రమే ష్, సలీం తదితరులు పాల్గొ న్నారు.

## నల్ల రిబ్బన్లతో ఉపాధ్యాయుల నిరసన





**బాసర, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) :** నల్లగొండ జిల్లా కొండ మల్లేపల్లి నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ రూపా రెడ్డి హత్యను ఖండిస్తూ బాసర మండల కేంద్రంలోని నాగభూషణ పాఠశాలలో ప్రిన్సిపల్ బాబురావుతో పాటు ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మౌనం పాటించి, రూపా రెడ్డి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులపై, విద్యా రంగానికి చెందిన వారిపై దాడులు జరగడం ఆందోళనకరమని వారు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని కోరారు. రూపా రెడ్డి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నేరడిగొండలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**నేరడిగొండ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) :** నేరడిగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ సాంకేతిక ప్రగతికి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ ఆడే వసంత్ రావు, జిల్లా మైనారిటీ సెక్రటరీ వకీల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగంపల్లి సురేష్ పాల్గొన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాదవ వసంత్, బుక్కరాములు, రాథోడ్ వసంత్ రావు, మైనారిటీ మండల అధ్యక్షుడు కాజా భాయ్, అంజన్న, సంతోష్, తాజా మూల్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అభివృద్ధికి ఎంపీ వంశీకృష్ణ దూకుడు..

**జీఎంతో కీలక భేటీ**

**- పెద్దపల్లి పార్లమెంట్‌కు మరిన్ని రైళ్లు, అదనపు స్టాపేజీలు కల్పించాలి**
**- పెండింగ్ పనులు వేగవంతం చేయాలని దక్షిణ మధ్య రైల్వే జీఎంను కోరిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**మంచిర్యాల, 20, ఆగస్టు (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో రైల్వే సౌకర్యాల అభివృద్ధికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక దృష్టి సారించారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు అభివృద్ధి అంశాలపై ఎంపీలతో కలిసి రైల్వే జనరల్ మేనేజర్‌తో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన రైల్వే సమస్యలు, పెండింగ్ అభివృద్ధి పనులు, ప్రయాణికుల అవసరాలు, మౌలిక వసతుల అభివృద్ధిపై ఎంపీ వంశీకృష్ణ ప్రధానంగా చర్చించారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి మరిన్ని రైళ్లను కేటాయించడంతో పాటు, ముఖ్యమైన రైళ్లకు అదనపు స్టాపేజీలు కల్పించాలని ఎంపీ జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, రైల్వే మౌలిక వసతులను బలోపేతం చేయడం, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రైల్వే కనెక్టివిటీని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు, కార్మికులు, వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగుల రాకపోకలకు అనుగుణంగా రైల్వే సేవలను మెరుగుపరచాలని కోరారు. అలాగే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రైళ్ల సంఖ్యను పెంచడంతో పాటు, కీలక ప్రాంతాల్లో అవసరమైన స్టాపేజీలు కల్పిస్తే ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో రైల్వే రవాణా కీలక పాత్ర పోషిస్తున్నందున కేంద్ర రైల్వే శాఖ స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకునేలా సహకరించాలని జీఎంను కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు మెరుగైన రైల్వే సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా కేంద్ర రైల్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం కృషి చేస్తానని ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రైల్వే అభివృద్ధికి ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎంపీ వంశీకృష్ణ ప్రస్తావించిన అంశాలపై రైల్వే ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారు. సంబంధిత అంశాలను పరిశీలించి, సాధ్యమైన మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలువురు ఎంపీలు, రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

వనపర్తి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి): ఏళ్లు నిండిన ప్రతి యువతీ, యువకుడు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా వనపర్తి రాజీవ్‌గాంధీ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, యువతతో కలిసి ఫారం-6ను ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ.. దేశ యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించే నిర్ణయం తీసుకున్నది రాజీవ్‌గాంధీ నాయకత్వంలోని ప్రభుత్వమని గుర్తుచేశారు. యువతకు దేశ భవిష్యత్తును నిర్ణయించే ప్రజాస్వామ్య హక్కును అందించాలన్న రాజీవ్‌గాంధీ దూరదృష్టికి ఇది నిదర్శనమన్నారు.

రాజ్యాంగంలోని 61వ సవరణ ద్వారా ఓటు వయస్సును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించినట్లు తెలిపారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి వజ్రాయుధం లాంటిదని, ప్రజలు తమ ప్రాంతానికి, రాష్ట్రానికి, దేశానికి మంచి నాయకత్వాన్ని ఎన్నుకునే శక్తి ఓటు ద్వారా పొందుతారని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు



చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. ముఖ్యంగా తొలిసారి ఓటు హక్కు పొందుతున్న యువత ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఫారం-6 ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఒక్క ఓటు చిన్నదిగా కనిపించినా ప్రజల భవిష్యత్తును నిర్ణయించే గొప్ప శక్తి దానికి ఉందని చెప్పారు. యువత దేశ భవిష్యత్తుకు దిక్సూచి వంటిదని, ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో యువత పాత్ర కీలకమన్నారు. రాజీవ్‌గాంధీ యువతపై ఉంచిన నమ్మకాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రజాస్వామ్య వ్యవస్థలో చురుకైన భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థల పరిధిలో 18 ఏళ్లు నిండిన యువతను గుర్తించి ఫారం-6 ద్వారా ఓటు నమోదు చేసుకునేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులకు ఎమ్మెల్యే సూచించారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ ఓటు హక్కుకు దూరం కాకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, ఎన్ఎస్‌యూఐ నాయకులు శ్రీకాంత్, దివాకర్, యువకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెంచిన పాల ధరలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### విజయ డైరీ పెంచిన పాల కొనుగోలు ధరల కరపత్రాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ): పాడి రైతుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని విజయ డైరీ పాల కొనుగోలు ధరలను పెంచిందని, ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. విజయ డైరీ పాల సేకరణ కేంద్రాల్లో పాలు విక్రయించి రైతులు ఆర్థికంగా లబ్ధి పొందాలని ఆమె కోరారు. గురువారం జిల్లా కలెక్టర్



కార్యాలయంలోని తన ఛాంబర్‌లో విజయ డైరీ పాడి రైతులకు పెంచిన పాల కొనుగోలు ధరలకు సంబంధించిన కరపత్రాన్ని కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్, డైరీ డెవలప్‌మెంట్ డి.సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ.. విజయ డైరీ గేదె పాల కొనుగోలు ధరను లీటరుకు రూ.6, ఆవు పాల కొనుగోలు ధరను లీటరుకు రూ.2 చొప్పున పెంచినట్లు తెలిపారు. పెంచిన ధరలు 2026 ఆగస్టు 16 నుంచి అమల్లోకి వచ్చినట్లు వెల్లడించారు. పాడి రైతులకు గిట్టుబాటు ధరతో పాటు ప్రతి 15 రోజులకు పాల బిల్లుల చెల్లింపు, పాడి పశువులకు బీమా సౌకర్యం, తక్కువ ధరకే నాణ్యమైన పశుదాణా అందిస్తున్నట్లు తెలిపారు. పశుపోషణకు అవసరమైన కాల్షియం, మినరల్ మిక్చర్, నట్టల నివారణ మందులు, గడ్డి విత్తనాలను కూడా విజయ డైరీ ద్వారా అందిస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా పాడి పశువుల కొనుగోలుకు యూనియన్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మధ్యవర్తులు, ఇతర ప్రైవేటు డైరీలకు పాలు విక్రయించి రైతులు నష్టపోకుండా విజయ డైరీ పాల సేకరణ కేంద్రాల్లోనే పాలు విక్రయించాలని డీడీ సూచించారు. పెంచిన పాల ధరలతో పాటు విజయ డైరీ అందిస్తున్న ఇతర సదుపాయాలను వినియోగించుకొని పాడి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శివానంద స్వామి, డీఆర్‌డీఓ నర్సింహులు, డైరీ మేనేజర్ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో కర్నె తండా లిఫ్ట్ పంపులు ప్రారంభించాలి

వనపర్తి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి): కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఎగువ ప్రాంతాల్లోని గిరిజన రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఖిలా ఘణపురం మండలంలోని కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని గురువారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ప్రస్తుతం కృష్ణా నదిలో సమృద్ధిగా నీరు ఉన్నందున వెంటనే పంపులను ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని రూ.76.16 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టామని, ఘణపురం బ్రాంచ్ కెనాల్, బుద్ధారం బ్రాంచ్ కెనాల్ మధ్య ఎత్తైన ప్రాంతాల్లోని సుమారు



4,500 ఎకరాలకు సాగునీరు అందించడమే దీని లక్ష్యమని నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ పథకం ద్వారా ఆరు గ్రామాలు, తొమ్మిది గిరిజన తండాలకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. 2022 మార్చి 8న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కర్నె తండా లిఫ్ట్‌కు శంకుస్థాపన చేశారని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పనులు శరవేగంగా జరిగి దాదాపు 90 శాతం పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల సమయం తీసుకుందని విమర్శించారు. కేవలం సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం ఇంతకాలం కాలయాపన చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. సబ్‌స్టేషన్ కోసం రూ.2 కోట్లు మంజూరు చేసినప్పటికీ పనులు ఆలస్యమయ్యాయని ఆరోపించారు. రైతుల ఒత్తిడితో వెట్‌రన్ నిర్వహించి అనంతరం పంపులను నిలిపివేశారని నిరంజన్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం కృష్ణా వరదల కారణంగా సమృద్ధిగా సాగునీరు అందుబాటులో ఉన్నందున ఆలస్యం చేయకుండా లిఫ్ట్ పంపులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో పంపులను ప్రారంభించకపోతే వేలాది మంది రైతులతో కలిసి కర్నె తండా లిఫ్ట్‌ను ముట్టడించి పంపులు ప్రారంభించే వరకు ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కర్నె తండా లిఫ్ట్ ద్వారా నీటిని ఎత్తిపోసే విధానాన్ని ఆయన వివరించారు. ఘణపురం బ్రాంచ్ కెనాల్ 7.3 కిలోమీటర్ల వద్ద ఉన్న ముందరి తండా మైసమ్మ చెరువును నింపి, అక్కడి నుంచి సుమారు 1.5 కిలోమీటర్ల అప్రోచ్ కెనాల్ ద్వారా పంప్‌హౌస్‌కు నీటిని మళ్లిస్తామని తెలిపారు. లిఫ్ట్ నుంచి 2.5 కిలోమీటర్ల దూరంలోని డెలివరీ సిస్టర్న్ వరకు మొత్తం 58 మీటర్ల ఎత్తుకు నీటిని పంపింగ్ చేసేందుకు 800 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన రెండు మోటార్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎత్తైన ప్రాంతాల్లో సాగునీటికి నోచుకోని భూములకు కృష్ణా జలాలను అందించాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పలు ఎత్తిపోతల పథకాలను రూపొందించిందని నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. కర్నె తండా లిఫ్ట్ కూడా అందులో భాగమేనని, దశాబ్దాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న గిరిజన రైతుల కలను సాకారం చేసేందుకు ఈ పథకాన్ని చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, మాజీ ఎంపీపీ కృష్ణానాయక్, నందిమల్ల అశోక్, రాళ్ల కృష్ణయ్య, సామ్యానాయక్, జాత్రు నాయక్, పీన్యా నాయక్, గోపాల్ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫారం పాండ్లు, బోర్‌వెల్ రీచార్జ్ పనులకు ప్రాధాన్యత: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి): ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వర్షపు నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఉపాధి హామీ పథకం కింద ఫారం పాండ్లు, బోర్‌వెల్ రీచార్జ్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్‌తో కలిసి ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అభివృద్ధి పనులపై సమీక్షించారు. ప్రతి గ్రామంలో అర్హత, ఆసక్తి ఉన్న రైతులను గుర్తించి నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. మండలాల వారీగా లక్ష్యాలను విభజించి, గ్రామ పంచాయతీలకు కేటాయించిన ఫారం పాండ్ల నిర్మాణాలను పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.




ఇందిరమ్మ ఇళ్లపై సమీక్షించిన కలెక్టర్.. జిల్లాలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల సర్వేలో 670 మంది అర్హులను గుర్తించినట్లు తెలిపారు. కొన్ని గుడిసెలకు సంబంధించిన చెక్‌లిస్టులు ఇప్పటికే అందాయని, వాటిని పరిశీలించి ఇళ్ల మంజూరు ప్రక్రియ చేపడుతున్నట్లు చెప్పారు. మరో 308 గుడిసెలకు చెక్‌లిస్టులు సమర్పించాల్సి ఉందని, సంబంధిత ఎంపీడీవోలు వాటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న రెండు పడక గదుల ఇళ్లకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అన్ని గ్రామాల్లో పైకప్పుల మార్పిడికి అర్హులైన వారి జాబితాలను సేకరించి వెంటనే సమర్పించాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాం కుట్టింపు పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా అందించాలని సూచించారు. విద్యార్థుల కొలతలకు అనుగుణంగా యూనిఫాంలను కుట్టించాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.

ఎల్‌నినో ప్రభావంతో పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటలు, ఆరుతడి పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకోసం రూపొందించిన కరపత్రాలను ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికీ చేరేలా పంపిణీ చేయాలని సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటలను ఎంపిక చేసుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, పనుల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో యాదయ్య, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్, డీపీవో రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్‌గాంధీ పునాదులు

### సాంకేతిక, సమాచార విప్లవానికి నాంది పలికిన మహానేత : డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

మహబూబ్‌నగర్, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ): ధునిక భారత నిర్మాణానికి మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ బలమైన పునాదులు వేశారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు






సంజీవ్ ముదిరాజ్ అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక అశోక్ టాకీస్ చౌరస్తాలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ దేశంలో సాంకేతిక, సమాచార రంగాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారని అన్నారు. యువతకు కొత్త అవకాశాలు కల్పించడంతో పాటు దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించారని పేర్కొన్నారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. దేశ అభివృద్ధి, ప్రజాస్వామ్య బలోపేతం కోసం రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సంజీవ్ ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుమ్మల మమత, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రకుమార్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్‌రెడ్డి, అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌కుమార్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు వినోద్‌కుమార్, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, సాయిబాబా, పరమేష్, కలీం, అవేజ్, గులాం జహీర్, మహేందర్, ప్రతాప్‌గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, కార్పొరేటర్లు సీజే పూజిత, ప్రవీణ్‌కుమార్, మండల అధ్యక్షులు మహేందర్, లక్ష్మారెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు గోనెల శ్రీనివాస్, టీసీ శ్రీనివాస్, అబ్దుల్లా, కంచిమి లక్ష్మణ్, కోట్ల చంద్రయ్య, మురళీగౌడ్, బ్యాగరి వెంకటస్వామి, రియాజుద్దీన్, అబ్రార్, హరినాథ్, వెంకటలక్ష్మి , ఉషారాణి, గంగిరెడ్డి, బషీద్, అక్బర్, గంజి అంజనేయులు, ముస్తాక్ అలీ, ఆశు, జగదీష్, పీర్‌సాదిక్, రామచందర్, మాసన్న, కృష్ణయ్య, శేఖర్‌రెడ్డి, వినయ్‌కుమార్, వడ్ల రాకేష్, గాయకుడు అంజి తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

### – కేసుల దర్యాప్తులో వేగం పెంచి నాణ్యమైన ఆధారాలతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలి: ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ): నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టడంతో పాటు పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నాణ్యమైన ఆధారాలతో కేసులను కోర్టులో సమర్థవంతంగా నిరూపించేలా అధికారులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి సూచించారు.

గురువారం భూత్పూర్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీలో భాగంగా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల పరిస్థితి, కేసుల దర్యాప్తు పురోగతి తదితర అంశాలను సమీక్షించారు. ఇన్‌స్పెక్టర్ స్థాయిలో దర్యాప్తు చేస్తున్న కేసులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి కేసు దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలతో క్రమం తప్పకుండా నేర సమీక్ష సమావేశాలు నిర్వహించి, ఆయా ప్రాంతాల్లో నమోదవుతున్న నేరాలపై విశ్లేషణ చేయాలని సూచించారు.




నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు పాత నేరస్తులు, రౌడీషీటర్లు, అనుమానితుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని సూచించారు. ప్రజలకు పోలీసులపై నమ్మకం మరింత పెరిగేలా బాధ్యతాయుతమైన, ప్రజా అనుకూల పోలీసింగ్ కొనసాగించాలని స్పష్టం చేశారు. మహిళలు, బాలల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నివారణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. జాతీయ రహదారులపై ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూత్పూర్ సర్కిల్ పరిధిలో భూత్పూర్, మూసాపేట, అడ్డాకల్, దేవరకద్ర, సీసీకుంట పోలీస్ స్టేషన్లు ఉన్నాయని ఎస్పీ తెలిపారు. ఈ ప్రాంతాల మీదుగా ఎన్ హెచ్-44, ఎన్ హెచ్-167 జాతీయ రహదారులు వెళ్తున్నందున రోడ్డు ప్రమాదాల నివారణ, నేర నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి గ్రామాలు, కాలనీల్లో ప్రజలతో పోలీసులు నిరంతరం మమేకం కావాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా పోలీసింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఈ వార్షిక తనిఖీలో భూత్పూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, భూత్పూర్ ఎస్ఐ నాగన్న, భూత్పూర్ ఎస్ఐ-2 విద్యా, అడ్డాకల్ ఎస్ఐ మురళి, దేవరకద్ర ఎస్ఐ భాస్కర్‌రెడ్డితో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో నిందితుడికి 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

### – మహబూబ్‌నగర్ జిల్లా పోలీసుల సమర్థ దర్యాప్తుకు మరో విజయం

మహబూబ్‌నగర్, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ): అత్యాచారం కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ మహబూబ్‌నగర్‌లోని 4వ అదనపు సెషన్స్ కోర్టు, మహిళా కోర్టు న్యాయమూర్తి ఆఫ్రోజ్ అక్తర్ గురువారం తీర్పు వెలువరించారు. పోలీసుల సమర్థ దర్యాప్తు, పటిష్టమైన ఆధారాల సమర్పణ, ప్రాసిక్యూషన్ సమర్థవంతమైన వాదనల ఫలితంగా నిందితుడికి శిక్ష పడింది.




2023లో అడ్డాకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటనకు సంబంధించిన కేసు నమోదైంది. అడ్డాకల్ మండలంలోని అడ్డాకల్ గ్రామానికి చెందిన 21 ఏళ్ల యువతిని అదే గ్రామానికి చెందిన మద్దా కరుణాకర్ తాను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెను శారీరకంగా లొంగదీసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. అనంతరం బాధితురాలు పెళ్లి చేసుకోవాలని కోరగా నిందితుడు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది.

బాధితురాలి ఫిర్యాదు మేరకు 2023 ఏప్రిల్ 11న అప్పటి అడ్డాకల్ ఎస్ఐ జి.విజయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అప్పటి భూత్పూర్ సీఐ రజితారెడ్డి పర్యవేక్షణలో, ప్రస్తుతం అడ్డాకల్ ఎస్ఐగా పనిచేస్తున్న మురళి, ప్రస్తుతం భూత్పూర్ సీఐగా పనిచేస్తున్న రామకృష్ణ తదితర అధికారులు దర్యాప్తును సమర్థవంతంగా కొనసాగించారు. కేసు విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెనూ శ్రీ ప్రాసిక్యూషన్ తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించారు. కోర్టు డ్యూటీ అధికారి మహిపాల్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, కోర్టు లైజన్ అధికారి విజయ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ హెచ్‌జీఓ రమేష్ తదితరులు కేసు విచారణలో కీలకంగా వ్యవహరించారు. పోలీసులు సమర్పించిన పటిష్టమైన ఆధారాలు, దర్యాప్తు అధికారులు చేపట్టిన సమర్థవంతమైన దర్యాప్తు, ప్రాసిక్యూషన్ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది.

నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా పనిచేసిన దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి మెనూ శ్రీలను జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ అభినందించారు. మహిళలు, బాలికలపై నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. నేరస్తులకు శిక్ష పడేలా కేసుల దర్యాప్తుతో పాటు కోర్టు ప్రాసిక్యూషన్ ప్రక్రియను మరింత పటిష్టంగా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

# ఆటో బందుకు అధికారులు సహకరించాలి

మహబూబ్‌నగర్, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ): ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఈ నెల 24వ తేదీ నుంచి నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త ఆటో బందుకు అధికారులు సహకరించాలని కోరుతూ ఆటో యూనియన్ల జేఏసీ, సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల నాయకులు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాకు వినతిపత్రం సమర్పించారు. గురువారం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన నాయకులు.. ఆటో, క్యాబ్ డ్రైవర్ల న్యాయమైన సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.12 వేల ఆర్థిక సహాయాన్ని తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు.

అలాగే ఆర్టీసీ యాజమాన్యం ఆటోలను ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని, ఆటో రవాణా రంగ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. పెరిగిన నిత్యావసరాలు, నిర్వహణ ఖర్చులకు అనుగుణంగా ఆటో చార్జీలను పెంచాలని, ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి ప్రైవేట్



యాప్‌లకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తున్న అనధికారికంగా యాప్‌ల ద్వారా నడుస్తున్న ద్విచక్ర వాహనాలపై నియంత్రణ చర్యలు తీసుకుని ఆటో కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచడంతో పాటు సాధారణ మరణాలకు కూడా బీమా వర్తించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెల 24వ తేదీ నుంచి చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త ఆటో బంద్‌కు ప్రజలు, రవాణా శాఖ అధికారులు సహకరించాలని యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు.

వినతిపత్రం సమర్పించిన వారిలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్, సి ఐ టి యు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు, ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి పి. సురేష్, ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి ఎం. రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

## ఖబడ్దార్ సుస్మిత

**- పరకాల ప్రజల అడ్డా.. నీ అడ్డా కాదు!**
**- సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరిపై వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నేతలు**



**పరకాల, ఆగస్టు 20, (ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై కొండ సుస్మిత పటేల్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గీసుకొండ మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య, మాజీ జెడ్పీటీసీ పాడి కల్పన, నాగారం మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి మాట్లాడారు.

సుస్మిత పటేల్ తన భాషను మార్చుకోవాలని, సీఎం, ఎమ్మెల్యేలను అవమానించేలా మాట్లాడటం సరికాదని వారు హితవు పలికారు. "పరకాల ఎవరి అడ్డా కాదు.. ప్రజల అడ్డా" అని పాడి కల్పన పేర్కొన్నారు.పరకాలలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా భారీగా ప్రజలు తరలిరావడం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకే విమర్శలు చేస్తున్నారని భీమగాని సౌజన్య ఆరోపించారు. గతంలోనూ సుస్మిత వ్యాఖ్యలను క్షమించినప్పటికీ మరోసారి అవమానకరంగా మాట్లాడటం తగదన్నారు.కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రికి సుస్మిత క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీకి నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేస్తే కార్యకర్తలు సహించరని హెచ్చరించారు. ఇకపై జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు.

## సంగెంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..!

**- రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి**
**: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇండ్ల రవికుమార్**



**సంగెం, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) :** మాజీ ప్రధాని, భారతరత్న దివంగత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను సంగెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇండ్ల రవికు మార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి,స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఇండ్ల రవికుమార్ మాట్లాడుతూ...దేశంలో సాంకేతిక విప్లవానికి,పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు అజరామరమని కొనియాడారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి యువతను దేశ రాజకీయాల్లో భాగస్వామ్యులను చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందగట్ల నరహరి, మాజీ మండల అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, సంగెం ఉపసర్పంచ్ ఆగపాటి రాజు (ఎపీఆర్), సమన్వయ కమిటీ సభ్యులు కాగితాల జగన్నాధచారి, బొల్లబోయిన కిషోర్ యాదవ్, గొపతి రవి యాదవ్,కావటి వెంకటయ్య యాదవ్,నాయకులు బాబు, చంద్రశేఖర్, నాగేష్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..



**పరకాల ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** భారత మాజీ ప్రధాని, యువతకు మార్గదర్శకుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజధాని సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. యువతకు ప్రాధాన్యతనిస్తూ దేశ అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు భాస్కర్, అల్లం రఘునారాయణ, అముదాలపల్లి మల్లేష్ గౌడ్, అల్లం సత్యం, బొచ్చు జాన్సన్, మడికొండ సంపత్, దొమ్మాటి బాబురావు, దొమ్మాటి శ్రీనివాస్, బొచ్చు రవికుమార్, బొజ్జం సాయికుమార్, వరుణ్, సిలువేరు సుధాకర్, సిలువేరు బాబు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని అవమానిస్తే చూస్తూ ఊరుకోం..

**- చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి: బీజేపీ పట్టణ అధ్యక్షులు నిరంజన్..**



**పరకాల, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** పరకాల అమరధామంలో ఆగస్టు 15న నిర్వహించిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వ్యవహరించిన తీరుపై బీజేపీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జాతీయ పతాకానికి గౌరవ వందనం చేయకుండా కమిషనర్ వ్యవహరించడం జాతీయ పతాక గౌరవాన్ని కించపరిచేలా ఉందని బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆరోపించారు. జాతీయ పతాక ఆవిష్కరణ సమయంలో ఎమ్మెల్యే, అధికారులు, సిబ్బంది గౌరవ వందనం సమర్పిస్తుండగా, మున్సిపల్ కమిషనర్ మాత్రం గౌరవ వందనం చేయకుండా వ్యవహరించారని తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీసి, చట్టం, నిబంధనల ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ మేరకు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు పరకాల ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. జాతీయ పతాక గౌరవం విషయంలో రాజకీయాలకు, అధికార దర్పానికి, నిర్లక్ష్యానికి తావులేదని, ప్రభుత్వ అధికారులు సైతం జాతీయ పతాకాన్ని గౌరవించాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని నిరంజన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.పీ. జయంతీలాల్, దేవునూరి మేఘనాథ్, రాష్ట్ర నాయకులు కాచం గురు ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు మిడిదొడ్డి నరేష్, సోషల్ మీడియా కన్వీనర్ మెంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేశవాపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

**- ఎల్కతుర్తి మండలంలో సోలార్ మోడల్ విలేజ్‌గా అభివృద్ధి**
**- ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు - మంత్రి పొన్నం ప్రభాకర్**





**హనుమకొండ/ ఎల్కతుర్తి ఆగస్టు 20, (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రభుత్వంలో కేశవాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేశవాపూర్‌లో గురువారం నిర్వహించిన 'పల్లె పల్లెకు పొన్నం అన్న.. పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.గ్రామంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మంత్రి సమీక్షించారు. గ్రామంలో 506 మందికి పెన్షన్లు అందుతుండగా ఏటా సుమారు రూ.1.44 కోట్ల నిధులు విడుదలవుతున్నాయని అధికారులు తెలిపారు. 22 ఇందిరమ్మ ఇళ్లు మంజూరై నిర్మాణాలు కొనసాగుతున్నాయని, రెండో దశలో మరిన్ని ఇళ్లకు త్వరలో అనుమతులు ఇవ్వనున్నట్లు వివరించారు. 526 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 630 కుటుంబాలకు గ్యాస్ సబ్సిడీ అందుతున్నాయని తెలిపారు.

86 మహిళా సంఘాలకు రూ.49.67 లక్షల వడ్డీలేని రుణాలు, 72 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.16.96 కోట్ల రుణాలు అందినట్లు అధికారులు వెల్లడించారు. 5,486 మంది రైతులకు రైతుభరోసా కింద రూ.5.03 కోట్లు, 447 మందికి రూ.3.91 కోట్ల రుణమాఫీ ప్రయోజనం, 192 మందికి రూ.44.82 లక్షల సన్నవడ్ల బోనస్ అందినట్లు తెలిపారు. గ్రామంలో 150 కొత్త రేషన్ కార్డులు జారీ చేయగా, 365 భూభారతి దరఖాస్తులు పరిష్కరించినట్లు వివరించారు.

**రోడ్ల నిర్మాణానికి వినతి :** కేశవాపూర్ నుంచి గూడూరు, అంబాల, పెంబర్తి గ్రామాలకు రహదారులు నిర్మించాలని గ్రామస్థులు మంత్రిని కోరారు. ఎస్సీ కాలనీ వరకు, పెద్దమ్మ గుడి నుంచి చర్చి వరకు సీసీ రోడ్లు నిర్మించాలని, గ్రామంలో విడతల వారీగా సీసీ రోడ్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. నందిపయ్య కాలువ పునరుద్ధరణ, రెండు పెద్ద చెరువులకు బౌండరీ, గ్రామ శివారు నుంచి గతంలో ఉన్న బైపాస్ రోడ్డు పునరుద్ధరణ చేపట్టాలని కోరారు.

**రూ.3.5 కోట్లతో రహదారి పనులు :** గుంటూరు పల్లె నుంచి కేశవాపూర్ వరకు రూ.3.5 కోట్లతో రహదారి పనులు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. కేశవాపూర్ నుంచి అంబాల, పెంబర్తి వరకు రహదారి పనులతో పాటు శివాలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. నియోజకవర్గంలో మొదటి దశలో 3,500, రెండో దశలో మరో 2,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.

**సోలార్ మోడల్ విలేజ్‌గా కేశవాపూర్ :** ఎల్కతుర్తి మండలంలో కేశవాపూర్‌ను సోలార్ మోడల్ విలేజ్‌గా ఎంపిక చేసినట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్, సోలార్ పంపులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అవసరమైన విద్యుత్‌ను వినియోగించుకుని మిగిలిన విద్యుత్‌ను విక్రయించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో కేశవాపూర్‌ను అన్ని రంగాల్లో ముందంజలో నిలుపుతామని స్పష్టం చేశారు.

**ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం :** రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు మళ్లాలని మంత్రి సూచించారు. కేశవాపూర్‌లో 300 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపడితే గ్రామాభివృద్ధికి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**నీటి సంరక్షణకు ప్రాధాన్యం :** తక్కువ వర్షపాతం నేపథ్యంలో 'జలసిరి' కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు, బోర్ ఇంజెక్షన్ పాయింట్లు, వాటర్ పిట్లు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. గ్రామస్థులు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, అధికారులు గ్రామంలోనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**మహిళలకు కుట్టుమిషన్లు.. స్టీల్ బ్యాంకులు :** నియోజకవర్గంలోని బీసీ మహిళలకు 1,000 కుట్టుమిషన్లు అందించే కార్యక్రమం ప్రారంభమైందని మంత్రి తెలిపారు. కేశవాపూర్‌లో మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకులు అందించినట్లు చెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్టీల్ సామగ్రిని ప్రోత్సహించాలని సూచించారు.

విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పల్లె దవాఖానల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత, చేనేత కార్మికులు తదితరులు కొత్త పెన్షన్ల కోసం ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోత్కుపల్లి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పచ్చదనం పెంపే లక్ష్యంగా మొక్కల పంపిణీ





**హసన్‌పర్తి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పర్యావరణ మిత్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం వన మహోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట శాంతారామ్ కర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మొక్కలు పంపిణీ చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉద్యానశాఖ అధికారి లక్ష్మారెడ్డి, గౌరవ అతిథులుగా మాజీ అటవీశాఖ అధికారి కాజీపేట పురుషోత్తం, పర్యావరణ పరిరక్షణ జిల్లా అధ్యక్షుడు, 66వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, వకుళాభరణం శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు విద్యతోపాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ గత 35 ఏళ్లుగా మొక్కల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.విద్యార్థులు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలని సూచించారు. విద్యార్థుల కోసం ఉద్యానశాఖ తరఫున 500 మొక్కలు అందించినట్లు తెలిపారు.కాజీపేట పురుషోత్తం మాట్లాడుతూ రాజ్యాంగంలోని 51(ఏ)(జి) ప్రకారం పర్యావరణాన్ని పరిరక్షించడం, అడవులు, వన్యప్రాణులను కాపాడటం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అన్నారు. విద్యార్థులు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, ప్రతి మొక్కకు జన్మదిన వేడుక నిర్వహించేలా పర్యావరణ స్పృహ పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు నాటే విధానాన్ని ప్రత్యక్షంగా వివరించారు.మాజీ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన 'అమ్మ పేరుతో ఒక మొక్క' కార్యక్రమం స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సుజాత విద్యానికేతన్ 35 ఏళ్లుగా ఏటా 500 మొక్కలను విద్యార్థులకు పంపిణీ చేస్తూ పచ్చదనం పెంపునకు కృషి చేయడం అభినందనీయమన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ పర్యావరణ మిత్ర విభాగం ఆధ్వర్యంలో గత 35 ఏళ్లుగా మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 40 వేల మొక్కలు నాటి సంరక్షించినట్లు చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు చేసిన కృషికి ఆరు సార్లు జాతీయస్థాయి పర్యావరణ మిత్ర పురస్కారాలు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పురస్కారం అందుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను కొనసాగిస్తామని, మట్టి వినాయక విగ్రహాల తయారీ, ఉచిత పంపిణీ, కాగితపు గాలిపటాల దినోత్సవం, కాలుష్య రహిత దీపావళి వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. విద్యతోపాటు క్రమశిక్షణ, సంస్కారం, సమాజహితం వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు.అనంతరం అతిథుల చేతుల మీదుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మొక్కలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయుడు గూడూరు లక్ష్మీనారాయణతో పాటు ఉపాధ్యాయులు ఏ. వెంకట్, నాగరాజు, పి. వెంకటేశ్వర్లు, ఈ. ప్రవీణ్, రాధాకుమారి, సబిహాబేగం, మానస, అరుణ, గీత, జి. సంధ్య, సీహెచ్. సంధ్య, జి. దేవిక, ఎల్. సరిత, స్వప్న, ప్రవళిక, లావణ్య, దివ్యరాణి, సుచిత్ర, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా సుమారు 70 ట్రిప్పుల ఇసుక డంప్



**దేవరుప్పుల ఆగస్టు 20, (ప్రజాజ్యోతి) :** దేవరుప్పుల మండలం లకవత్ తండా (తూర్పు) తండాలో భారీగా డంప్ చేసిన ఇసుక లభ్యమైంది. కడవెండి గ్రామం నుండి డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరుతో తీసుకొచ్చి ఇక్కడ స్టోర్ చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు అని గ్రామస్తులు ఆరోపించారు. ఇందులో కాంగ్రెస్ నాయకుల హస్తం ఉంది అని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. అధికారులు స్పందించి వెంటనే ఇసుకను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే కరువుతో కడవెండి విలవిలలాడుతుంటే ఇలా చేయడం సరికాదు అన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులకు, రెవెన్యూ శాఖ అధికారులకు సమాచారం అందించినట్లు కడవెండి గ్రామస్తులు తెలిపారు.

## బొమ్మెర భద్రమ్మ దశదినకర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి ఆగస్టు 20 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికేడు గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు బొమ్మెర వీరన్న తల్లి బొమ్మెర భద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కంది ప్రభాకర్, పెద్దగోని జీవన్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెర వీరాస్వామి, మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు, పార్టీ ముఖ్య నాయకులు సుధాకర్, కృష్ణ రావు, అంజాద్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం



**హసన్‌పర్తి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా హసన్‌పర్తి బస్టాండ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొర్రె కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా గొర్రె కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. కోట్లాది ప్రజల్లో ఆశలు నింపి, 21వ శతాబ్దపు అవకాశాలకు భారతదేశాన్ని సిద్ధం చేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. యువతపై ఆయనకు ఉన్న అపారమైన విశ్వాసం, సాంకేతిక పురోగతిపై చూపిన దూరదృష్టి, నూతన ఆలోచనలను ప్రోత్సహించిన తీరు నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు.

రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. దేశంలో సామరస్యం, సమైక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తూ యువతలో మేధో నైపుణ్యం, సృజనాత్మకత, నూతన ఆలోచనలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ నిర్మాణానికి రాజీవ్‌గాంధీ అందించిన అమూల్యమైన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, బూత్ స్థాయి ఎస్సీ, బీసీ, మైనారిటీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**హసన్‌పర్తి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం గంటూరుపల్లి గ్రామానికి చెందిన వర్ణా భరత్‌చంద్రరెడ్డి అమెరికాలో మృతి చెందగా, 15 రోజుల అనంతరం ఆయన భౌతికకాయం స్వగ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన అంతిమయాత్రలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పాల్గొని భరత్‌చంద్రరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

కార్యక్రమంలో గంటూరుపల్లి సర్పంచి, హనుమకొండ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు చల్లా రాకేష్‌రెడ్డి, వర్ణ సుధాకర్‌రెడ్డి, వర్ణ రాజిత, పోరెడ్డి చాణిక్యరెడ్డి, పోరెడ్డి మహేందర్‌రెడ్డి, పాకాల సతీష్‌రెడ్డి, ఇనగల సురేంద్రరెడ్డి, పప్పు రవీంద్రరెడ్డి, పప్పు మైపాల్‌రెడ్డి, వర్ణ తిరుపతిరెడ్డి, వర్ణ రామారెడ్డి, కుమారస్వామి, మడిపల్లి అజయ్, మడిపల్లి రాజు, గంట రమణారెడ్డి, ఇనగల సంజయ్‌రెడ్డి తదితరులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చల్లా పరామర్శ



**పరకాల, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** పరకాల మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, సర్పంచ్ శాతరాశి సనత్ కుమార్ పెద్దమ్మ కటకం రుద్రమదేవి ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నేడు రుద్రమదేవి కుటుంబసభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దొమ్మాటి సాంబయ్య పుట్టినరోజు వేడుకలు..



**పరకాల ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య పుట్టినరోజు వేడుకలను పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజధాని సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి దొమ్మాటి సాంబయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దొమ్మాటి సాంబయ్యకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు భాస్కర్, అల్లం రఘునారాయణ, అమూదాలపల్లి మల్లేష్ గౌడ్, అల్లం సత్యం, బొచ్చు జాన్సన్, మడికొండ సంపత్, దొమ్మాటి బాబురావు, దొమ్మాటి శ్రీనివాస్, బొచ్చు రవికుమార్, బొజ్జం సాయికుమార్, వరుణ్, సిలువేరు సుధాకర్, సిలువేరు బాబు తదితరులు పాల్గొన్నారు.

## పేద బీటెక్ విద్యార్థికి లయన్స్ క్లబ్ రూ.50 వేల ఆర్థిక సహాయం

నకిరేకల్ ఆగస్టు 20(ప్రజా జ్యోతి):
నకిరేకల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటీనియల్ క్లబ్ ఆధ్వర్యంలో బీటెక్ చదువుతున్న పేద విద్యార్థి జిట్టబోయిన తరుణ్‌కు రూ.50 వేల ఆర్థిక సహాయం




అందించారు. కందాల జ్యూవెలరీ షాపు వద్ద జరిగిన కార్యక్రమంలో సోలిపురం కార్తిక్ రెడ్డి ఈ సహాయాన్ని అందజేశారు. కార్యక్రమ చైర్మన్ కందాల ప్రేమ్‌నాథ్ రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు సూది రెడ్డి బాబు రెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ లయన్ యానల రజనీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. క్లబ్ సభ్యులు లయన్ రావిరాల అశోక్, శేఖర్ శెట్టి, వంటెపాక సోమేష్, అదిరాల ప్రవీణ్, సీహెచ్. నగేష్, ఏ. విజయ్ కుమార్ రెడ్డి, బి. సైదులు, కోడిదల శ్రీనివాస్, పవార్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

### రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

నకిరేకల్ ఆగస్టు 20 ప్రజా జ్యోతి:
నకిరేకల్ పట్టణంలో భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఆయన చిత్రపటానికి



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్నేహబంధంతో మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం


తుంగతుర్తి, ఆగస్టు 20,(ప్రజా జ్యోతి):
తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన పొన్నం మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు మల్లయ్య పెద్ద కుమారుడి 10వ తరగతి స్నేహితులు ముందుకు



వచ్చారు. తమ స్నేహబంధాన్ని చాటుకుంటూ మిత్రులంతా కలిసి రూ.13,000 ఆర్థిక సహాయాన్ని మల్లయ్య కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితుల ఔదార్యాన్ని గ్రామస్థులు అభినందించారు.

## విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్యకు డిజిటల్ స్కీన్ బోర్డు

నకిరేకల్ ఆగస్టు 20 ప్రజా జ్యోతి:
నకిరేకల్: ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్దీపన పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్ బోర్డును ప్రభుత్వ విప్,







నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. రామన్నపేట లయన్స్ క్లబ్ వారు విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఈ డిజిటల్ స్క్రీన్ బోర్డును పాఠశాలకు డొనేట్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. ప్రస్తుత ఆధునిక కాలంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించడం ఎంతో అవసరమన్నారు. డిజిటల్ స్క్రీన్ బోర్డుల ద్వారా పాఠ్యాంశాలను మరింత సులభంగా, ఆసక్తికరంగా అర్థం చేసుకునే అవకాశం విద్యార్థులకు కలుగుతుందని తెలిపారు. సాంకేతికతను విద్యలో భాగస్వామ్యం చేయడం ద్వారా విద్యార్థుల్లో అవగాహన, నైపుణ్యాలు మరింత పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చేస్తున్న కృషిని ఎమ్మెల్యే అభినందించారు. అలాగే విద్యారంగ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూ పాఠశాలకు డిజిటల్ స్క్రీన్ బోర్డును అందించిన రామన్నపేట లయన్స్ క్లబ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింతగా కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలతో యువత ముందుకు సాగాలి

నకిరేకల్, ఆగస్టు 20: ప్రజా జ్యోతి:
భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే





వేముల వీరేశం పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించడం ద్వారా రాజకీయాల్లో యువత భాగస్వామ్యాన్ని పెంచిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించి, ఐటీ విప్లవానికి పునాదులు వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం ఆయన చేపట్టిన సంస్కరణలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్పుల భారంలోకి నెడుతోందని, పేపర్ లీకేజీలు, నిరుద్యోగం, మత విద్వేషాలు పెరుగుతున్నాయని ఎమ్మెల్యే విమర్శించారు. యువత, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ అని, ఆయన ప్రధానమంత్రి అయితే ప్రజా సంక్షేమం, దేశ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని ఆకాంక్షించారు. రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల ఓటరు నమోదును ఈ సందర్భంగా ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంప్యూటర్ యుగానికి నాంది...

## సెల్ ఫోన్ వ్యవస్థకు పునాది వేసిన గొప్ప మేధావి రాజీవ్ గాంధీ

తుంగతుర్తి, ఆగస్టు 20,(ప్రజా జ్యోతి):
అతిపిన్న వయసులోనే భారతదేశ ప్రధాన మంత్రి పదవిని అధిష్టించి, కంప్యూటర్ యుగానికి నాంది పలకడంతో పాటు సెల్ ఫోన్ వ్యవస్థకు పునాది వేసి న రాజీవ్ గాంధీ దేశ యువత గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ అన్నారు.మాజీ ప్రధానమంత్రి, రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రవి గౌడ్ మాట్లాడుతూ...దేశంలో యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడం ద్వారా రాజీవ్ గాంధీ యువతను ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములను చేశారని తెలిపారు. కంప్యూటర్, టెలి కమ్యూనికేషన్, సాంకేతిక రంగాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ భారతదేశాన్ని ఆధునిక సాంకేతిక యుగం వైపు నడిపించారని కొనియాడారు. డిజిటల్, టెలికాం విప్లవానికి పునాది వేసి భవిష్యత్ భారతదేశానికి సాంకేతిక అభివృద్ధి దిశను చూపించారని అన్నారు.అలాగే విద్య, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ప్రోత్సాహం అందించడంతో పాటు ఆధునిక భారత నిర్మాణంలో యువత పాత్రను బలోపేతం చేశారని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామీణ ప్రజలకు స్థానిక పాలనలో మరింత భాగస్వామ్యం కల్పించే ఆలోచనకు బలమైన పునాది వేశారని తెలిపారు.రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఆధునిక భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రేగటి రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి




సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ గంగరాజు యాదవ్,నాయకులు, పోలేపాక రామచంద్రు, రుద్ర రామచంద్రు, దాసరి శ్రీను, చింతకుంట్ల బాబు, పెద్ద బోయిన అజయ్, నల్లు రామచంద్రారెడ్డి,మిట్ట గడుపుల అనుక్, కొండరాజు, తప్పట్ల శంకర్, దీప్లా నాయక్, వివిధ గ్రామాల గ్రామ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, ఇతర అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం కార్మికులకు పదివేల రూపాయలు ఇవ్వాలి

### సిఐటియుజిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న

నార్కట్ పల్లి, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి):
గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని మండల విద్యాధికారి కుక్కుట్ల



నరసింహ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో హామీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల రూపాయలు వేతనం ఇస్తామని చెప్పి దాదాపు రెండున్నర సంవత్సరాలు కావస్తున్న నేటికీ అమలు చేయలేదని ఈ బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ కేటాయించి అమలు చేయాలని గృహలక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్ అన్ని పాఠశాలలకు ఉచితంగా సప్లై చేయాలని అన్నారు. అట్లాగే గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోడిగుడ్లు గౌరవ వేతనం విద్యార్థులకు చెందిన మెనూ బిల్లు పెండింగ్ లో ఉన్నవి అవి కూడా విడుదల చేయాలని అన్నారు నెలల తరబడి బిల్లులు పెండింగ్లో ఉండటం వలన అప్పులు తెచ్చి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెడుతున్నామని వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు బిల్లు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారు. నెలనెలకు సక్రమంగా బిల్లులు చెల్లించకపోవడం ఒకపక్క ధరలు ఆకాశాన్ని అంబారానంటే పరిస్థితుల్లో ఉన్నవి. వారానికి మూడు సార్లు కోడుగుడ్డు పెట్టాలని, రాగి జావా పొయ్యాలని ఒత్తిళ్లు చేయడం జరుగుతుంది. కాబట్టి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వేతనం 10,000 రూపాయలు అమలు చేయాలి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి,గుర్తింపు కార్డులు ఇచ్చి,కాటన్ యూనిఫామ్ దుస్తులు ఇవ్వాలి, ప్రతి స్కూల్ కి అవసరమైన గ్యాస్ సిలిండర్లో ఉచితంగా సరఫరా ప్రభుత్వమే చేయాలి ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని పెండింగ్లో ఉన్న మెనూ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బొబ్బిలి అరుణ జ్యోతి,కొప్పు అండాలు, పార్వతమ్మ, బాజా పద్మ,నాగలక్షి ,లక్ష్మమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా నాణ్యమైన విద్య అందించాలి

### ఉపాధ్యాయులపై కీలక బాధ్యత ఉంది: గురుకుల పాఠశాలల కార్యదర్శి ఉషారాణి

తుంగతుర్తి, ఆగస్టు 20,(ప్రజా జ్యోతి):
విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలంగాణ



గురుకుల పాఠశాలల కార్యదర్శి ఉషారాణి అన్నారు. గురువారం తుంగతుర్తిలోని తెలంగాణ గురుకుల పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలను బోధించారు. విద్యతో పాటు సమాజాన్ని ఎలా అర్థం చేసుకోవాలి, జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ఏ విధంగా ముందుకు సాగాలి, మంచి–చెడులను ఎలా గుర్తించాలి తదితర అంశాలపై విద్యార్థులతో చర్చించారు. విద్యార్థుల సందేహాలను అడిగి తెలుసుకుని, క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాల సిబ్బందితో సమావేశమై పాఠశాలలో విద్యాబోధన, విద్యార్థుల వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఉషారాణి తెలిపారు. అదనపు గదుల నిర్మాణం, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఆమె వెంట డిప్యూటీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ సతీష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

నార్కట్ పల్లి, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి ):
మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాయం శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ 82 వ



జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు గాయం శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ... భారత దేశ మాజీ ప్రధాన మంత్రి, భారత దేశ యువ నాయకత్వానికి ప్రతీక అయిన రాజీవ్ గాంధీ 1944 ఆగష్టు 20 న జన్మించారు. 1984 లో 40 సంవత్సరాల వయస్సులో భారత ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించి, దేశంలో అత్యంత చిన్న వయస్సులో భారత దేశానికి ప్రధాన మంత్రి అయిన నాయకుడిగా చరిత్ర లో నిలిచారని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై ప్రత్యేక దృష్టి పెట్టిన రాజీవ్ గాంధీ భారత దేశాన్ని 21 వ శతబ్దం లోకి తీసుకెళ్లాలనే దూర దృష్టి తో కంప్యూటరీకణకు, టెలికాం రంగానికి పునాది వేశారని తెలిపారు. అదే విదంగా యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పిస్తూ ఓటు హక్కు వయస్సు ను 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, వేముల నరసింహ, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య గౌడ్, పుల్లెంల అచ్చాలు, ఐత రాజు యాదయ్య, ప్రజ్ఞాపురం సత్తి, యానాల రాంరెడ్డి, గోసుల భద్రాచలం, సామకొండ లురెడ్డి, బాణాల భాస్కర్ రెడ్డి, వేముల సత్తయ్య, మంటి పెల్లి శ్రీనివాస్, మాదాసునరసింహ, దాసరి రాజు, పులిజాల రమేష్, జిల్లా చిన్న, పాల్గొన్నారు.

## ఘనంగా బి ఆర్ ఎస్ నాయకుడు బెల్లిసందీప్ జన్మదిన వేడుకలు

నార్కట్ పల్లి, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి): నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు




బెల్లి సందీప్ యాదవ్ జన్మదిన సందర్భంగా నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి , మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల రవిచంద్ర, ఎస్కే జానీ, పెరుమాళ్ళ రవి, చాపల నరేష్, జెట్టి వెంకన్న, శివకుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం, కూరగాయలు అందజేత

నార్కట్ పల్లి, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి ): పట్టణ కేంద్రానికి చెందిన కొత్తూరు నరసమ్మ ఇటీవల అకాల మరణం చెందడంతో గురువారం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడి హరికృష్ణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.



అనంతరం సంస్థ తరపున బియ్యం మరియు కూరగాయలు, అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపత్కాలంలో ఉన్న ప్రజలకు తోడుగా ఉండటం ఆసరా సంస్థ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద మనోజ్ కుమార్, వెంకన్న, యాదయ్య, చింటూ,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి దళిత మోర్చా కార్యవర్గ సభ్యుడిగా చిరుమర్తి రవి

నార్కట్ పల్లి, ఆగస్టు 20 ( ప్రజా జ్యోతి ): నల్లగొండజిల్లా బిజెపి



దళిత మోర్చా కార్యవర్గ సభ్యుడిగా నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన చిరుమర్తి రవి నియమితులైనారు. ఈ సందర్భంగా పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చిరుమర్తి రవి తెలిపారు. జిల్లాలోని దళితుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు

దేవరకొండ, ఆగస్టు 20, ( ప్రజా జ్యోతి) :
దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను స్థానిక ఎం ఎల్ ఏ క్యాంప్ ఆఫీస్ మార్కెట్ ఆఫీస్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. దేశ ప్రగతికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి. రయీస్, దేవరకొండ మాజీ సర్పంచ్ పున్నా వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ బత్తుల అమర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశాన్ని సాంకేతిక రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి రాజకీయ భాగస్వామ్యం పెంచేందుకు రాజీవ్ గాంధీ చేసిన సంస్కరణలు మరువలేనివని కొనియాడారు. ఆధునిక భారతదేశ నిర్మాణానికి ఆయన వేసిన పునాదులే నేటి డిజిటల్ విప్లవానికి కారణమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉమర్ ఖాసిం, సమీర్, బుషారాజు రాములు, మహమ్మద్ కైసర్, మహమ్మద్ ఇక్రమొద్దీన్, రఘు, గౌడ్, విజయ్, సన్ని, శివ, నేతల శ్రీను మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# టూ వీలర్ మెకానిక్ యూనియన్‌కి ప్లాటు రిజిస్ట్రేషన్

• కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 20(ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ బాబాగౌడ్ కళ్యాణ మండపంలో నిర్వహించిన టూ వీలర్ మెకానిక్ యూనియన్ సర్వసభ్య సమావేశం సందర్భంగా గతంలో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సొంత ప్లాట్ రిజిస్ట్రేషన్ ఖర్చులతో సహా రిజిస్ట్రేషన్ చేయించి సభ్యులకి రిజిస్ట్రేషన్ ప్రతులను అందజేసిన బీజేపీ నాయకులు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు.. కుల సంఘాలకు ఇచ్చిన మాదిరిగానే కామారెడ్డి పట్టణంలో పలు యూనియన్ ల సభ్యులకు ఐకమత్యంగా ఉండాలనే ఉద్దేశంతో వారిలో ఎలాంటి మనస్పర్థలు వచ్చిన యూనియన్ కలకాలం ఉండాలంటే దానికి కొంత స్థిరాస్తి ఉంటేనే కలిసిమెలిసి ఐకమత్యంగా ఉంటారనే ఉద్దేశ్యంతో యూనియన్ లకు ఇళ్ల స్థలాలను ఇస్తా అని మాట ఇవ్వడం జరిగిందని అదే విధంగా ఇచ్చిన మాట ప్రకారం రిజిస్ట్రేషన్ ఖర్చులు కూడా తానే భరించి స్థలాన్ని ఇవ్వడం జరిగిందని యూనియన్ సభ్యులు ఒక్క త్రాటి పై ఉండి అదే స్థలం లో మంచి భవనాన్ని నిర్మించుకొని భవిష్యత్తు తరాలకి అందించాలని అన్నారు.

# మోడల్ స్కూల్‌లో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ



**ఎల్లారెడ్డి, ఆగస్టు 20(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్లో గురువారం ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇంటర్ సెకండియర్ విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థులను ఆహ్వానించి, పూలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ తోట గాంధీ మాట్లాడుతూ, పదవ తరగతి పూర్తి చేసి ఇంటర్మీడియట్ లోకి అడుగు పెట్టిన విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. ఇంటర్ లో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. పాటలు, డ్యాన్సులు, స్కిట్లతో కేరింతలతో మారుమోగాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అల్తమాష్ జహంగీర్, రాజశేఖర్, ప్రియదర్శిని, లక్ష్మణ్ సింగ్, బలవంత రావు తదితరులు పాల్గొన్నారు.




# బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఎన్నికలు



**ఎల్లారెడ్డి, ఆగస్టు -20(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించేందుకు విద్యార్థులకు కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించడం జరిగిందనీ పాఠశాల ప్రధానోపాధ్యాయు నర్సింలు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించారు. విద్యార్థినులు తమ ఓటు హక్కును వినియోగించుకుని కొత్త నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. హెడ్ గర్ల్స్ అన్సరా మహావీన్ ,అపర్ణ, డిప్యూటీ హెడ్ గర్ల్స్ బిందుశ్రీ, అవంతిక,స్పోర్ట్స్ కెప్టెన్ కావేరి,స్పోర్ట్స్ వైస్ కెప్టెన్ వైష్ణవి, హౌస్ కెప్టెన్లు రెడ్ హౌస్ కెప్టెన్ లిఖిత, వైస్ కెప్టెన్ వైష్ణవి,గ్రీన్ హౌస్ కెప్టెన్ – సింధు, వైస్ కెప్టెన్ – నిమ్మ,బ్లూ హౌస్ కెప్టెన్ – అఫ్షీన్, వైస్ కెప్టెన్ – సమీక్ష,ఎల్లో హౌస్ కెప్టెన్ – జి. వైశాల్య, వైస్ కెప్టెన్ – పి. ప్రవాళికలను ఎన్నికైన విద్యార్థినులకు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులు పాఠశాల క్రమశిక్షణ, క్రీడలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తారని ప్రధానోపాధ్యాయులు నర్సింలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశానికి ఆగమనం విద్యాదాత సుభాష్‌రెడ్డి

• ఘన స్వాగతం • అభిమానుల సందడి



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** విద్యారంగ అభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తున్న విద్యాదాత, ప్రముఖ పారిశ్రామికవేత్త తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని బుధవారం స్వదేశానికి చేరుకున్నారు. అమెరికా తెలుగు అసోసియేషన్ ఆహ్వానం మేరకు 30 రోజులపాటు అమెరికాలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొని తెలుగు ప్రజలతో మమేకమయ్యారు. పర్యటన అనంతరం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న సుభాష్‌రెడ్డికి అభిమానులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ అమెరికా పర్యటన విజయవంతంగా సాగిందని, అక్కడి తెలుగు సమాజంతో ఆత్మీయంగా గడిపిన అనుభూతి ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. విద్య, సామాజిక సేవా రంగాల్లో మరింతగా సేవలందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. యువతకు మెరుగైన విద్యా అవకాశాలు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తనవంతు సహకారం అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అమెరికాలో ఉన్న తెలుగు ప్రజలు తనకు అందించిన ఆత్మీయత, గౌరవం మరువలేనిదని అన్నారు. సుభాష్‌రెడ్డికి స్వాగతం పలికిన వారిలో జనగామ గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్, బీబీపేట మండల మాజీ వైస్ ఎంపీపీ కప్పర రవీందర్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, అశోక్‌గౌడ్, జనగామ ఉప సర్పంచ్ పాత స్వామి, నారాయణరెడ్డి, శేఖర్, మోకాల హనుమంత రెడ్డి, జనార్దన్ రెడ్డి, బోదాసు సాయికుమార్, సిహెచ్ రవి, సిద్ధరామిరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనతో కలిసి ఫొటోలు దిగుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## కలెక్టరేట్‌ను పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దాలి





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉంచేందుకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. కలెక్టరేట్‌లోని వివిధ శాఖలకు కేటాయించిన ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలను సంబంధిత శాఖలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చెత్తాచెదారం పేరుకుపోకుండా నిరంతరం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలోని ఊటకుంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కుంట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, నీటి సంరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్ ఆవరణలో పచ్చదనం పెంపొందించేలా మొక్కలు నాటి, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణంలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమంలో భాగంగా డబ్ల్యూడీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మొక్కను నాటారు. మొక్కల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, వాటికి క్రమం తప్పకుండా నీరు అందిస్తూ సంరక్షించాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ప్రతి శాఖ బాధ్యతగా భావించి పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి, డీఆర్ఓ పాండు, ఏవో మసూద్ హైమద్, శిశు సంక్షేమ అధికారి ప్రసన్న, సీపీఓ మెగ్మా శ్రీధర్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ అధికారి దామోదర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## చెత్త సంచులు కాదు..

# చిన్నారుల చేతుల్లో పుస్తకాలు ఉండాలి

• రాయికోడ్‌లో ఎంఈఓ నర్సిములు ప్రత్యేక పర్యటన



**రాయికోడ్ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** చదువుకోవాల్సిన వయసులో చిన్నారులు పాఠశాలలకు వెళ్లకుండా రోడ్లపై చెత్త సంచులతో తిరుగుతూ ప్లాస్టిక్,ఇతర వ్యర్థాలను సేకరిస్తున్న ఘటనపై విద్యాశాఖ స్పందించింది. ఈ నేపథ్యంలో మండల విద్యాశాఖ అధికారి జి. నర్సిములు పలు కాలనీల్లో ప్రత్యేకంగా పర్యటించి పరిస్థితిని పరిశీలించారు.

**తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడిన ఎంఈఓ**

పర్యటనలో భాగంగా చిన్నారుల తల్లిదండ్రులను ఎంఈఓ నర్సిములు కలిసి మాట్లాడారు. పిల్లలు పాఠశాలకు క్రమం తప్పకుండా వెళ్తున్నారా? చదువులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? పాఠశాలకు దూరంగా ఉండటానికి కారణాలేమిటి? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.

**బడి మానేయడానికి కారణాలపై ఆరా**

చిన్నారులు మధ్యలోనే చదువు మానేయడానికి గల కారణాలను గుర్తించేందుకు ఎంఈఓ ప్రత్యేకంగా దృష్టి సారించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు,తల్లిదండ్రుల అవగాహన,ఇతర కారణాలపై వివరాలు తెలుసుకున్నట్లు తెలిపారు.

**పిల్లలను పనులకు పంపొద్దు**

చదువుకునే వయసులో పిల్లలను పనులకు పంపకుండా పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు ఎంఈఓ సూచించారు. విద్య ద్వారానే పిల్లలకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని,తల్లిదండ్రులు తమ బాధ్యతను గుర్తించాలని కోరారు.

**విద్యాశాఖ నుంచి సహకారం**

పిల్లలు పాఠశాలకు హాజరుకాకపోవడానికి గల కారణాలను పరిశీలించి,అవసరమైన సహకారం అందించేందుకు విద్యాశాఖ చర్యలు తీసుకుంటుందని ఎంఈఓ భరోసా ఇచ్చారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలకు తీసుకురావడంపై దృష్టి సారిస్తామని తెలిపారు.

**పుస్తకాలు పట్టే చేతుల్లో చెత్త సంచులు వద్దు**

“చిన్నారుల చేతుల్లో చెత్త సంచులు కాకుండా పుస్తకాలు ఉండాలి. ప్రతి పిల్లవాడు పాఠశాలకు వెళ్లేలా తల్లిదండ్రులు, అధికారులు,ప్రజలు కలిసి కృషి చేయాలి” అని ఎంఈఓ కోరారు.

**ప్రజల సహకారం అవసరం**

చిన్నారులు పాఠశాలలకు దూరంగా ఉంటున్న విషయం గుర్తించిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు. పిల్లల భవిష్యత్తును కాపాడేందుకు తల్లిదండ్రులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రైవేటీ కరణను నిలిపివేయాలి: ఎస్ఎఫ్ఐ డిమాండ్

• విద్యార్థి వ్యతిరేక ‘శక్తి’ పాలసీని వెంటనే రద్దు చేయాలి • ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీ రాజేష్



**జహీరాబాద్, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రంలో సాంకేతిక విద్యను పేద, మధ్యతరగతి విద్యార్థులకు దూరం చేసే విధంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ జహీరాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సంగమేశ్వర పాలిటెక్నిక్ కళాశాల బంద్ నిర్వహించడం జరిగింది. సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీ రాజేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం సాంకేతిక విద్యా రంగంలో తీసుకొస్తున్న విధానాలు విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ‘శక్తి’ (ానాూఖుఎ×) పాలసీ ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే ప్రమాదం ఉందని, దీని వల్ల గ్రామీణ ప్రాంతాల పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులో లేకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన డిమాండ్లు. ప్రైవేటీ కరణను ఉపసంహరించాలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేట్ పరం చేసే లేదా పి పి మోడల్‌లోకి మార్చే ప్రతిపాదనలను వెంటనే విరమించు కోవాలి.. ‘శక్తి’ పాలసీని రద్దు చేయాలి. విద్యార్థుల హక్కులకు, ప్రభుత్వ విద్యా వ్యవస్థకు నష్టం కలిగించే ‘శక్తి’ పాలసీని తక్షణమే రద్దు చేయాలి. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. పాలిటెక్నిక్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్, ల్యాబ్ అసిస్టెంట్ తదితర పోస్టులను రెగ్యులర్ పద్ధతిలో వెంటనే భర్తీ చేయాలి.. మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఆధునిక ల్యాబ్ పరికరాలు, లైబ్రరీలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, హాస్టల్ తదితర మౌలిక వసతులను మెరుగు పరచాలి. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి. నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థులపై ఆర్థిక భారాన్ని తగ్గించాలి. ఉద్యమ హెచ్చరిక ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహ రిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడితే ఎస్ఎఫ్ఐ చూస్తూ ఊరుకోదని అన్నారు హెచ్చరించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల పరిరక్షణ కోసం రంజోల్ లోని విద్యార్థులను ఏకం చేసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. డిమాండ్లను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టరేట్ ముట్టడితో పాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సందీప్ నాయకులు సాయి గౌడ్ ,హరీష్, వివేక్, పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

• ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, ఆగస్టు 20:** దేశాభివృద్ధి, ఆధునికీకరణకు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భారత మాజీ ప్రధాని, భారతరత్న దివంగత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను నారాయణఖేడ్ పట్టణంలోని మా ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ పరిశీలకులు దీపక్ రాథోడ్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, పీసీసీ పరిశీలకులు రియాజ్, దుద్దిళ్ల శ్రీనుబాబు, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. దేశంలో సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం, దేశాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల, పట్టణ స్థాయి నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గాయపడిన జర్నలిస్టుకు ఆర్థికసాయం

### - రూ.5 వేల సాయం అందించిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డి



**మెదక్ (ప్రజా జ్యోతి)** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న జర్నలిస్టు కుస్తీ నారాయణకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆర్థికసాయం అందించారు. దామరచెరువు గ్రామానికి చెందిన నారాయణ ఓ పత్రికలో జర్నలిస్టుగా పనిచేస్తున్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలు విరగడంతో చికిత్స పొందుతున్నారు. నారాయణ ఆరోగ్య పరిస్థితిని జర్నలిస్టుల ద్వారా తెలుసుకున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి స్థానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా రూ.5 వేల ఆర్థికసాయం అందించారు. భవిష్యత్తులోనూ అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. నారాయణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యుడు డి.జీ. శ్రీనివాస శర్మ, జిల్లా కోశాధికారి ఊడెం దేవరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు పాతూరి రమేష్‌గౌడ్, రామాయంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బసన్నపల్లి మల్లేశం, ప్రెస్ జేఏసీ ప్రధాన కార్యదర్శి పటేరి రాము, బీఆర్ఎస్ నాయకులు భానుచందర్, సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

### పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ

# అధ్యక్షుడుగా లింగంపేట్ నరేందర్ గౌడ్ ఎంపిక





**మెదక్ (ప్రజాజ్యోతి)** పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ గురువారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎన్నుకోవడం జరిగింది. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తెలిపారు మండల పార్టీ అధ్యక్షుడిగా లింగంపేట్ నరేందర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షునిగా కన్నెగంటి వెంకటేష్ కృష్ణ (లక్ష్మీ నగర్) హిరాలాల్ రవి (పోచంపల్లి) రాజశేఖర్ (ఆరేపల్లి) లను ఎంపిక చేశారు ట్రెజరర్ గా కొని గంటి రాజేందర్ (కుర్తివాడ) నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా నీరుడి రమణ (చికోడ్) బేగరి బాబు సాలె హనుమంతు (కొడపాక) భూమన్న గారి రవీందర్ (సీతానగర్) ముచ్చబాగయ్య (అర్కెల) పుట్టల దుర్గయ్య గాజుల (గూడెం) ఎన్నుకొన్నారు. కార్యదర్శులుగా చాకలి నర్సింలు, కుర్మ నాగరాజు (ముద్దాపురం) లక్ష్మాపురం మల్లేశం పోచయ్య (దౌలాపూర్) కట్ట సుధాకర్ (రామతీర్థం) తిప్పాపురం రమేష్ గౌడ్ (కొత్తపల్లి) తలారి యాదగిరి బొల్లి కిరణ్. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మండలాల్లోని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు.

# మెదక్ జిల్లా మహిళా మోర్చాను ప్రకటించిన బీజేపీ



**మెదక్ ( ప్రజాజ్యోతి)** మెదక్ పట్టణంలో గల భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఈరోజు మహిళా మోర్చా నూతన కమిటీని బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్ దిస్ మల్లేష్ గౌడ్ గారు మరియు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పట్లోళ్ల మల్లికా ఆధ్వర్యంలో నూతనగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో రామయంపేట్ పట్టణానికి చెందిన మేకల లావణ్యను జిల్లా మహిళా మోర్ఛ ప్రధాన కార్యదర్శిగా మరియు జిల్లా కార్యదర్శిగా ఎరుపుల మమతను నియమించడం జరిగింది. వీరిద్దరూ పార్టీ క్రియాశీలకంగా మరియు పార్టీ ఎదుగుదలకు కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తామని అన్నారు తమను నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మల్లికా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు పట్టణ అధ్యక్షులు శీలం అవినాష్ రెడ్డికి కృ తజ్ఞతలు తెలిపారు.

# చౌడారంలో మందు బంద్..

### - సర్పంచ్ వాసుదేవా చారిని అభినందించిన పలువురు గ్రామస్థులు





**చిన్నకోడూరు, ఆగస్టు 20, (ప్రజాజ్యోతి):-** గ్రామంలో విచ్చలవిడిగా దొరుకుతున్న మద్యం కారణంగా ఆర్థిక ఇబ్బందులు, గొడవలు తలెత్తుతున్నాయని చౌడారం గ్రామ మహిళలు, పంచాయతీ పాలకవర్గం మద్యపాన నిషేధానికి తీర్మానం చేశారు. గ్రామ సర్పంచ్ వాసుదేవా చారి ఆధ్వర్యంలో గ్రామస్తులు మద్యాన్ని గ్రామంలో అమ్మనివ్వమంటూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాసుదేవచారి మాట్లాడుతూ గ్రామంలో ఏఒక్కరు దుకాణాలలో మద్యాన్ని అమ్మినా ఇరవైవేల రూపాయల జరిమానా విధించడంతోపాటు మద్యం అమ్ముతున్నారని సమాచారం అందిస్తే ఐదువేల రూపాయలను నజరాగా ఇస్తామంటూ ప్రకటించారు. చౌడారం గ్రామాన్ని మద్య రహితంగా గ్రామంగా తీర్చిదిద్దేందుకు తీర్మానం చేసినట్లు సర్పంచ్ తెలిపారు. ముఖ్యంగా గ్రామంలోని యువత మద్యానికి బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలందరూ బాగుంటేనే గ్రామం బాగుంటుందని ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు గ్రామస్తులందరూ కంకణబద్ధులై ఉండాలన్నారు. పాలకవర్గం తీసుకున్న నిర్ణయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామస్తులు తీసుకున్న తీర్మానం పట్ల సహకరించాలని కోరుతూ పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతిపత్రాలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గీతాంజలి, ఉప సర్పంచ్ ప్రియాంక, వార్డు మెంబర్లు, గ్రామస్తులున్నారు.

# మర్పడగా, రాంపల్లిలో కాంగ్రెస్ కమిటీలు ఏకగ్రీవం



**కొండపాక, ఆగస్టు 20: (ప్రజా జ్యోతి ):-** కొండపాక మండల పరిధిలోని మర్పడగా, రాంపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మర్పడగా అధ్యక్షుడిగా మెరుగు రాజు, రాంపల్లి అధ్యక్షుడిగా చిట్యాల స్వామి ఎన్నికయ్యారు. ఆయా గ్రామాల ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, సలహాదారులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల కనకరాములు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కనక రాములు, సర్పంచ్ కొయ్యడ వెంకటేశం ,కాంగ్రెస్ నాయకులు, శశిధర్ రెడ్డి, ఆరెపల్లి శ్రీనివాస్ ,సిద్ధులు, మంచాల చిన్న శ్రీనివాస్, మల్లికార్జున్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### మెదక్ టౌన్ కాంగ్రెస్ మైనారిటీ

# అధ్యక్షుడుగా మహ్మద్ ఫాజిల్ నియామకం




**మెదక్ (ప్రజాజ్యోతి)** బీఆర్ఎస్ పార్టీ నుంచి కొన్ని నెలల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరిన మహ్మద్ ఫాజిల్‌ను మెదక్ టౌన్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మహ్మద్ ఫాజిల్‌కు పార్టీ కండువా కప్పి అభినందించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.అంజనేయులు గౌడ్ తన చేతుల మీదుగా మహ్మద్ ఫాజిల్‌కు మెదక్ టౌన్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్ష పదవికి సంబంధించిన నియామక పత్రాన్ని అందజేశారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచే మహ్మద్ ఫాజిల్ రాజకీయ రంగంతో అనుబంధం కలిగి ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కొనసాగిన సమయంలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు మెదక్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుంచి మహ్మద్ ఫాజిల్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. ఆయన సేవలు, పార్టీ పట్ల చూపుతున్న నిబద్ధతను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మెదక్ టౌన్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడిగా కీలక బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా మహ్మద్ ఫాజిల్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మెదక్, మల్కాజిగిరి ఎమ్మెల్యే ఎం.హన్మంతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.అంజనేయులు గౌడ్‌తో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ మెదక్ టౌన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని మహ్మద్ ఫాజిల్ తెలిపారు. అదే విధంగా మైనారిటీ ప్రజల సమస్యలను ప్రభుత్వం, పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని మహ్మద్ ఫాజిల్ స్పష్టం చేశారు.

# రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో నడవాలి

### - దేశ అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప నాయకుడు రాజీవ్
### - ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ 82 వ జయంతి వేడుకలు
### - దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు మల్లుగారి రామచంద్రారెడ్డి





**దుబ్బాక ప్రతినిధి ,ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ అనుసరించిన బాటలో పయనించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నడవాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు మల్లు గారి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం రోజున రాజీవ్ గాంధీ 82వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడదూరి నరేందర్ రెడ్డి తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని దేశంలో ప్రవేశపెట్టి ఎంతో మంది యువతకు ఉపాధి కల్పన, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర వహించారని అన్నారు. అలాగే గ్రామపంచాయతీలకు నేరుగా కేంద్రం నుండి నిధులను పంపిణీ చేసి గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. రాజీవ్ గాంధీ యువతకు ఐకాన్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను పునికి పుచ్చుకున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ముందున్న కర్తవ్యం అని చెప్పారు. ఇందుకోసం యువత, కార్యకర్తలు సంసిద్ధులు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, కౌన్సిలర్ లు తునికి సురేష్ ,శ్రీరాం సరస్వతి -నరేందర్, ఐరేయిని అఖిల - సాయి తేజ గౌడ్, అనంతుల భాగ్యమ్మ - శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండే గోపాల్ రెడ్డి , కీసర్ శ్రీనివాస్ , జనగామ విజయ్ కుమార్ , బండి మధు, కొండే స్వామి రెడ్డి, బురాని శ్రీకాంత్, యువత అధ్యక్షులు వార్డ్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

### - మండల పార్టీ అధ్యక్షుడు గుండా శంకర్





**అక్బరుపేట్/భూంపల్లి,ఆగస్ట్ 20 ( ప్రజా జ్యోతి)** మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అక్బరుపేట్/భూంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుండా శంకర్ మాట్లాడుతూ.. దేశాన్ని ఆధునిక, సాంకేతిక శక్తిగా తీర్చిదిద్దడంలో రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించి, దేశ భవిష్యత్తును యువశక్తితో నిర్మించాలనే ఆలోచనతో ఆయన ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. దేశంలో కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ వేసిన పునాదులు నేటి డిజిటల్ భారతానికి ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, యువతకు ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు ఆయన దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలు, దేశాభివృద్ధి పట్ల ఆయన కలలను సాకారం చేయడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలూరి కమలాకర్, పాతూరి ప్రదీప్ రెడ్డి, పాతూరి శ్రీనివాస్ గౌడ్, బొమ్మెర శ్రీధర్, బాల్తే వెంకటేశం,ప్రభాకర్, దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

### రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం



**కొండపాక, ఆగస్టు 20( ప్రజా జ్యోతి: :-**మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని కుకునూరుపల్లి మండల నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాల సాధనకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ

### - రాజీవ్ గాంధీ, సేవలను ఆశయాలను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలి
### - కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ



**సిద్దిపేట అర్బన్, ఆగస్టు20 (ప్రజాజ్యోతి):-** యువతకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, 21వ శతాబ్దపు భారతదేశాన్ని నిర్మించాలనే లక్ష్యంతో రాజీవ్ గాంధీ చేసిన కృషి నేటికీ స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. గురువారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల ఫ్లై ఓవర్ వద్ద గల రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కంప్యూటర్, సమాచార సాంకేతిక రంగాల అభివృద్ధికి బలమైన పునాదులు వేసిన దూరదృష్టి కలిగిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు తీసుకెళ్లడంలో, కంప్యూటర్ విద్యను ప్రోత్సహించడంలో, టెలికమ్యూనికేషన్ రంగాన్ని విస్తరించడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన సాంకేతిక సంస్కరణల ఫలితంగానే భారతదేశం నేడు ఐటీ రంగంలో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిందని తెలిపారు. దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలను, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షుడు బిక్షపతి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంప మహేందర్ రావు,పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్,ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, బొమ్మల యాదగిరి,కాలీముద్దీన్ అహ్మద్,దాస అంజన్న,డిసిసి మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



### ఆధునిక భారత నిర్మాత రాజీవ్ గాంధీ



**చిన్నకోడూరు, ఆగస్టు20, (ప్రజాజ్యోతి):-** సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికిన ఆధునిక భారత నిర్మాత రాజీవ్ గాంధీ అని డీసీసీ ప్రధాన కార్యదర్శి పరశురాం అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ ఆదేశానుసారం మండల కేంద్రంలో నిర్వహించారు. దేశ స్వతంత్రం కోసం పోరాడిన గాంధీ కుటుంబంలో పుట్టి దేశ ప్రధానిగా ఎన్నో సేవలు అందించి దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన రాజీవ్ గాంధీ గొప్ప మహనీయుడన్నారు. రాబోయే రోజుల్లో రాజీవ్ గాంధీ కుమారుడు రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా రావటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలోఆత్మ కమిటీ డైరెక్టర్ ఉడుత ప్రశాంత్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంద శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, మాజీ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొరిమిరాజు, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు ఉడుత జయంత్, బిసి డిపార్ట్మెంట్ మండల మాజీ ఉపాధ్యక్షులు జక్కుల నాగరాజు ,ఓబులాపూర్ గ్రామ శాఖ ఉప అధ్యక్షులు మహేష్, కస్తూరి పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నక్కరాజు,సీనియర్ నాయకులు సిద్దుల స్వామి, యార అరవింద్, లింగంపల్లి నాగరాజు, ఎల్లయ్య, కల్లూరి దేవయ్య, మహేందర్, రాకేష్, గౌరవేణి లింగం, తదితరులు పాల్గొన్నారు.

## పరిగి మున్సిపాలిటీలో ఘనంగా వనమహోత్సవం

**పచ్చదనం లక్ష్యంగా మొక్కలు నాటి సంరక్షించాలి**

**చైర్‌పర్సన్ రజిత వెంకటేష్**






**పరిగి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీలో గురువారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేష్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఆర్పీలు, మహిళా నాయకురాళ్లు, నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ స్వయంగా మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆమె పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించగలమని అన్నారు. మున్సిపల్ కమిషనర్ మల్లేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ప్రజలందరూ వనమహోత్సవంలో భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

## రాజీవ్ గాంధీకి ఘన నివాళి

**– న్యూ బోయిన్‌పల్లిలో మాజీ ప్రధాని జయంతి వేడుకలు**



**– విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు**

**బోయిన్‌పల్లి, ఆగస్టు 20.(ప్రజా జ్యోతి) :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా న్యూ బోయిన్‌పల్లి కంటోన్మెంట్ గ్రౌండ్ పంప్‌హౌస్ వద్ద ఆయన విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ హాజరయ్యారు. సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బద్దం బలవంత్‌రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ బి. సదానంద్, సయ్యద్ రియాజుద్దీన్ గుడ్డు, డీసీసీ సెక్రటరీ ఎన్. హరికృష్ణ, ఒకటో వార్డు అధ్యక్షుడు మారుతిగౌడ్, ముఖేష్‌యాదవ్, కుమార్, వరప్రసాద్, నేతాజీనగర్ రాజు, సాయి యాదవ్, కరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్ల క్రితమే జెన్-జీ శక్తిని గుర్తించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ

**– సాంకేతిక విప్లవానికి, సమాచార రంగానికి పునాది వేశారు**

**– యువశక్తిని గుర్తించిన మహానాయకుడు రాజీవ్ గాంధీ: ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్ పల్లి,ఆగస్టు20 (ప్రజా జ్యోతి):** మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బాలంరాయి చౌరస్తాలోని ఆయన విగ్రహానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. 30 ఏళ్ల క్రితమే జెన్-జీ శక్తిని గుర్తించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి, సమాచార రంగానికి పునాది వేసి భారతదేశాన్ని ప్రపంచ వేదికపై నిలిపిన మహానాయకుడని కొనియాడారు.పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని తెలిపారు.యువతను దేశ అభివృద్ధిలో భాగస్వాములను చేయాలనే దూరదృష్టితో ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు.రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అదుపు తప్పితే అంతే సంగతులు

**– విద్యుత్తు స్తంభాలకు క్రింది నుండి నాలుగు ఫీట్ల పైనుండి కరెంటు కలెక్షన్ ఇచిన వైనం**

**– అధికారులు చూస్తూ పోతున్నారే తప్ప పట్టించుకోవడం లేదు**



**కేశంపేట ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** కేశంపేట మండలకేంద్రంలో కాకునూరు చౌరస్తా నుండి తొమ్మిది రేకుల వెళ్లే ప్రధాన రహదారికి గజం నర దూరంలోఎడ్కజ్ స్కూల్ కు వెళ్ళే ప్రధాన రోడ్డుకు దగ్గరలో విద్యుత్ ట్రాన్స్ఫారం ప్రమాదానికి పొంచి ఉందని విద్యార్థుల తల్లి తండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు అదేవిధంగా చీకటి వేళలోవెళ్ళే బైక్ చోదకులు బాట సారులు రోడ్డుపైన వెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు విద్యుత్ ట్రాన్స్ఫారం రోడ్డుకు ఇంత దగ్గరలో ఉన్న ఎవ్వరికి కనిపించకపోవడం శోచనీయమంటున్నారు ఈ భయానక విద్యుత్ ట్రాన్స్ఫారం ఇక్కడి నుండి తొలగించి ప్రధాన రోడ్డుకు దూరంగా ఉండే విధంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు లేనిపక్షంలో భారీ మూల్యం చెల్లించక తప్పదని అంటునారు అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే సంధించి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను జనావాసాలకు దూరంగా వుంచాలని ప్రజలు కోరుతున్నారు.

# 13వ వార్డులో బ్లీచింగ్ కార్యక్రమం





**– వర్షాకాల వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు**

**– ఆయుష్మాన్ భారత్ అవగాహన**

**– అర్హులు ఆయుష్మాన్ భారత్‌లో నమోదు చేసుకోవాలి : కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ**

**పరిగి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో గురువారం మురుగు కాలువలకు బ్లీచింగ్ పౌడర్ చల్లే కార్యక్రమాన్ని మున్సిపల్ కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొని వార్డులోని డ్రైనేజీలు, మురికి ప్రదేశాలు తోపాటు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు. వర్షాకాలంలో దోమలు, ఈగలు, హానికారక బ్యాక్టీరియా పెరగకుండా నిరోధించడంతో పాటు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, డయేరియా వంటి అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలను రక్షించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కౌన్సిలర్ సమీనా మీర్ తాహేర్ అలీ తెలిపారు. మురికి కాలువలు, చెత్త నిల్వ కేంద్రాలు, బహిరంగ ప్రదేశాలు, మార్కెట్లు, తాగునీటి పైప్‌లైన్ల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేకంగా బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నట్లు తెలిపారు.

అదేవిధంగా వార్డులో ఆయుష్మాన్ భారత్ సర్వే కార్యక్రమం కూడా కొనసాగుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్--ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద అర్హులైన పేద కుటుంబాలకు ఏడాదికి రూ.5 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం అందుతుందని చెప్పారు. ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి నమోదు ప్రక్రియ చేపడుతున్నారని వివరించారు.

ప్రతి అర్హులైన కుటుంబం ఆయుష్మాన్ భారత్ పథకంలో నమోదు చేసుకొని ప్రభుత్వ ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సయ్యద్ చాంద్, రఫీ, యూసుఫ్ వుద్దిన్, అంజద్ తోపాటు ఆశ కార్యకర్త, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువ లేనివి

**- తాండూరు పట్టణంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**

**- ప్రపంచం మెచ్చిన మహనీయుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ**

**- తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ**





**తాండూరు ఆగస్టు 20 ప్రజా జ్యోతి :**


భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని తాండూర్ పట్టణం రాజీవ్ కాలనీలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా తాండూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి దివంగత నేత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాన్ని సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందడం కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు.దేశ ఆధునీకరణ కోసం రాజీవ్ గాంధీ అందించిన సేవలు నేటి యువతకు ఎంతో పడుతుందని పేర్కొన్నారు. భారత దేశానికీ అత్యాధునిక టెక్నాలజిని తీసుకొచ్చిన మహనీయుడు భారత మాజీ ప్రధాని అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ , కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ తాండూరు పట్టణ అధ్యక్షుడు నాగరాజు,జుఖుతీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

# రాజీవ్ సేవలు.. దేశానికి దిక్సూచి!

**– ఎమ్మెల్యే కాలె యాదయ్య – చేవెళ్లలో ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు**





**చేవెళ్ల, ఆగస్టు 20(ప్రజా జ్యోతి) :** ఆధునిక భారత నిర్మాణానికి, దేశాభివృద్ధికి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం చేవెళ్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశాన్ని ఆధునిక సాంకేతిక యుగం వైపు నడిపించడంలో రాజీవ్‌గాంధీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. కంప్యూటర్, టెలికమ్యూనికేషన్, సమాచార రంగాలకు ఆయన హయాంలో పెద్దపీట వేశారని చెప్పారు. నూతన సాంకేతికతను ప్రోత్సహించడం ద్వారా దేశ భవిష్యత్ అభివృద్ధికి పునాదులు వేశారని పేర్కొన్నారు. యువతకు విస్తృత అవకాశాలు కల్పించడంతో పాటు విద్య, గ్రామీణాభివృద్ధి, యువత సాధికారతకు రాజీవ్‌గాంధీ ప్రాధాన్యం ఇచ్చారని యాదయ్య అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. రాజీవ్‌గాంధీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని దేశ పురోగతిలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి, టీపీసీసీ క్యాంప్ ఇన్ కమిటీ కన్వీనర్ వసంతం, మండల అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, ఆగిరెడ్డి, సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, చాన్‌పాషా, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మాజీ డైరెక్టర్ యాదగిరి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, శంకర్, జహంగీర్, ఎల్లయ్య, మండల యువజన అధ్యక్షుడు కార్తిక్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు నరేందర్ గౌడ్, మాణిక్యం, మద్దెల చింటూ, కరికే మల్లేష్, ప్రభాకర్, ఖదీర్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఆర్ నిధులతో అన్నానగర్ ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు

**– మహావీర్ ఇంటర్నేషనల్ ఉడాన్ సంస్థ సహకారంతో మరమ్మతు పనులు**

**– విద్యార్థుల సంక్షేమానికి సంస్థల భాగస్వామ్యం అవసరం: ఎమ్మెల్యే శ్రీగణేష్**



**బోయిన్ పల్లి, ఆగస్టు 20.(ప్రజా జ్యోతి) :** అన్నానగర్ వార్డు-3లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి, మరమ్మతు పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం పరిశీలించారు. ఎమ్మెల్యే చొరవతో మహావీర్ ఇంటర్నేషనల్ ఉడాన్ సంస్థ సి ఎస్ ఆర్ కింద ఈ పనుల బాధ్యతను స్వీకరించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతతో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కారో నిధులను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పాఠశాలలో చేపడుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత సంస్థ ప్రతినిధులను ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మహావీర్ ఇంటర్నేషనల్ ఉడాన్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వన్ వార్డ్ ఎవరీ డే గండిపేట్ వార్డులో

# పౌర సమస్యలను సమీక్షించిన కమిషనర్

**– సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజన ఐఏఎస్**



**శేరిలింగంపల్లి,ఆగస్ట్ 20 (ప్రజాజ్యోతి) :** సైబరాబాద్ వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్, గండిపేట్ వార్డు ప్రజలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో ఖానాపూర్ కమ్యూనిటీ హాల్‌లో సమావేశమై పౌర సమస్యలు, స్థానిక అభివృద్ధి అవసరాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రజలు యుజిడి మురుగునీటి వ్యవస్థ,తాగునీటి సరఫరా,రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్లు,చెరువులు,పారిశుధ్యం, దోమలు,వీధి కుక్కల సమస్యలు, వీధి దీపాలు,కమ్యూనిటీ సౌకర్యాలు,శ్మశాన వాటిక అభివృద్ధి వంటి అంశాలను ప్రస్తావించారు.

అలాగే టౌన్ ప్లానింగ్,అనధికార నిర్మాణాలు, అక్రమంగా వ్యర్థాలను వేయడం, విద్యా మౌలిక సదుపాయాలు, పెన్షన్లు, అలాగే చాలా కాలంగా పరిష్కారం కాని ఇతర పౌర సమస్యలను కూడా కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ప్రస్తావించిన సమస్యలను కమిషనర్ పరిశీలించి, ప్రాధాన్యతతో సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రాథమిక పౌర సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు,చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను శాఖల సమన్వయంతో పరిష్కరించడంపై దృష్టి సారించాలని సూచించారు. వన్ వార్డ్ ఎవరీ డే కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై, వార్డు స్థాయి పౌర సమస్యల పరిష్కారానికి సమన్వయంతో చర్యలు చేపడుతున్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి**





**పరిగి, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి) :** న్యూఢిల్లీలోని వీర్ భూమి వద్ద మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ సమాధికి పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారతదేశాన్ని ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 21వ శతాబ్దపు దేశంగా తీర్చిదిద్దేందుకు రాజీవ్ గాంధీ చేసిన సేవలు దేశ ప్రజలకు చిరస్మరణీయమని అన్నారు. సాంకేతిక రంగం, టెలికమ్యూనికేషన్స్, విద్య, యువత, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం వంటి రంగాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ అభివృద్ధికి బలమైన పునాదులు వేశాయని తెలిపారు. యువతే దేశ భవిష్యత్తు అనే దృక్పథంతో రాజీవ్ గాంధీ చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## కీసరలో టిఫిన్ సెంటర్‌లో సిలిండర్ లీకేజీతో అగ్ని ప్రమాదం



**కీసర,ఆగస్టు 20 (ప్రజా జ్యోతి) :** కీసర డివిజన్లోని ఓ టిఫిన్ సెంటర్‌లో గురువారం సిలిండర్ లీకేజీ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అక్కడ ఉన్న వారు భయాందోళనకు గురై వెంటనే బయటకు పరుగులు తీశారు.సిలిండర్ నుంచి గ్యాస్ లీక్ కావడంతో మంటలు వ్యాపించినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు.హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మంటలు పక్కనున్న దుకాణాలకు వ్యాపించకుండా నివారించారు.ఈ ఘటనలో ఐదు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగే అవకాశం అంచనా వేస్తున్నారు,ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.ప్రమాదానికి గల కారణాలు,ఆస్తినష్టం తదితర వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

## విద్య వ్యవస్థలో సమూల మార్పులు

**– విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**

**– విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ**


**– విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న చైర్పర్సన్**



**తాండూరు ఆగస్టు 20 ప్రజా జ్యోతి :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థలోనే సమూల మార్పులు తీసుకురావలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టెందుకు అనేక కార్యక్రమాలను రూపొందించిందని తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజబాల్ రెడ్డి చెప్పారు.తాండూరు పట్టణంలోని 28వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో స్థానిక కౌన్సిలర్ మల్లేశం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ని విద్యార్థులకు మంచి విద్యార్థితో పాటు విద్యార్థుల ఎదుగుదలకు కావలసిన పోషక ఆహారం తేచాలన్న లక్ష్యంతో ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అన్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఏక రూప దస్తులు అల్పాహారం అందజేయడం జరిగింది అన్నారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువ లేనిదేన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించాలన్న ఆశయాన్ని ప్రభుత్వ ఉపాధ్యాయులు నిజం చేయాలని స్థానిక ఉపాధ్యాయులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, స్థానిక కౌన్సిలర్, నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

కరీంనగర్ టౌన్,ఆగస్టు 20( ప్రజాజ్యోతి ):
దేశంలో, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ దేశంలో అత్యధిక యువశక్తి ఉన్నప్పటికీ వారి శక్తిని దేశాభివృద్ధికి వినియోగించుకోవడంలో పాలకులు




విఫలమవుతున్నారని విమర్శించారు. నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతున్నా ప్రభుత్వ శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఉద్యోగాల కోసం ప్రశ్నిస్తున్న యువతను కించపరిచేలా బీజేపీ నాయకులు మాట్లాడటం సరికాదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి యువతను మోసం చేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 10 లక్షలకు పైగా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేసి నియామకాలు చేపట్టాలని, పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 20 వేల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. డీఎస్సీ, జేఎల్, డీఎల్, గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3, గ్రూప్–4 తదితర ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేసి నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు.ఉద్యోగాలు పొందే వరకు అర్హులైన నిరుద్యోగ యువతకు నెలకు రూ.5 వేల నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు రాజీవ్ యువ వికాస పథకాన్ని వెంటనే అమలు చేసి యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కరీంనగర్ జిల్లాలోని ఐటీ సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పించాలని, జిల్లాలో కొత్త పరిశ్రమలు, ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి స్థానికంగానే పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.అనంతరం నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి స్వామికి వినతిపత్రం సమర్పించారు. సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గిట్ల ముకుందరెడ్డి, గుడికందుల సత్యం, జి.బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, సుంకర సంపత్, ఎడ్ల రమేష్, వెల్మారెడ్డి రాజిరెడ్డి, జి.రాజేశం, డి.నరేష్ పటేల్, కొప్పుల శంకర్, కోనేటి నాగమణి, తిప్పారపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరాదరణకు గురైన వృద్ధ దంపతులపై జిల్లా సంక్షేమ అధికారి విచారణ

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 20 (ప్రజాజ్యోతి ):
నిరాదరణకు గురై దీనస్థితిలో ఉన్న వృద్ధ దంపతుల అంశంపై జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు స్పందించారు. కరీంనగర్‌లోని కిసాన్‌నగర్‌కు చెందిన గన్నులక్ష్మి–మోహన్ దంపతులను కుమారులు పట్టించుకోకపోవ




డంతో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు చేరదీసి వెలిచాల గ్రామంలోని స్పందన వృద్ధాశ్రమంలో చేర్పించిన ఘటనపై ఓ చానల్‌లో ప్రసారమైన కథనాన్ని అధికారులు పరిశీలించారు.గన్నులక్ష్మి–మోహన్ దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొంతకాలంగా చిన్న కుమార్తె వద్ద ఉంటున్న వారు ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో మంథనిలో ఉన్న చిన్న కుమారుడి వద్దకు వెళ్లారు. అక్కడ నెల రోజుల పాటు చికిత్స పొందిన అనంతరం చిన్న కుమారుడు వారిని ఆటోలో కరీంనగర్‌కు పంపించినట్లు సమాచారం.కరీంనగర్‌కు వచ్చిన వృద్ధ దంపతులను ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆటో డ్రైవర్ వారిని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వదిలి వెళ్లినట్లు తెలిసింది. ఆసుపత్రి వరండాలో వర్షంలో దీనస్థితిలో ఉన్న వారిని చూసిన స్థానికులు మీడియాకు సమాచారం అందించారు. అనంతరం మీడియా ద్వారా విషయం వెలుగులోకి వచ్చింది.వృద్ధ దంపతుల పెద్ద కుమారుడిని ఆసుపత్రికి రప్పించగా, తాను అద్దె ఇంట్లో నివసిస్తున్నానని, తల్లిదండ్రులను పోషించే స్థోమత తనకు లేదని చెప్పినట్లు అధికారులు తెలిపారు.ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, తల్లిదండ్రుల పోషణ మరియు సంరక్షణ చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి తెలిపారు. వృద్ధ దంపతులకు అవసరమైన రక్షణ, సంరక్షణ కల్పించే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు.

## యువతకు ఓటు హక్కు కల్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం
### కరీంనగర్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి ):
మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ



జయంతి వేడుకలను కరీంనగర్‌లో కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ చౌక్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసయ్య తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు.
ఈ సందర్భంగా డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఐటీ, టెలికమ్యూనికేషన్ రంగాల్లో విప్లవాత్మక మార్పులకు పునాదులు వేశారని పేర్కొన్నారు.
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతానికి ఆయన కృషి చేశారని తెలిపారు. నూతన విద్యా విధానానికి రూపకల్పన చేసి జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు పునాదులు వేశారని సత్యం పేర్కొన్నారు. యువతను ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీదేనన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని, దేశాభివృద్ధిలో యువత మరింత చురుకైన పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ చివరి వరకు కృషి చేసిన ఆశయాల సాధనకు కాంగ్రెస్ శ్రేణులు కట్టుబడి పనిచేస్తాయని అన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 18 ఏళ్లు నిండిన యువతకు కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఫారం–6 నింపే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డా. మేడిపల్లి సత్యం స్వయంగా ఫారం–6 నింపి నూతన ఓటరు నమోదును ప్రారంభించారు. కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేస్తాయని తెలిపారు. యువత ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురుమల్ల శ్రీనివాస్, రాచకొండ చక్రధర్ రావు, మడుపు మోహన్, వెన్న రాజ మల్లయ్య, పర్వత మల్లేశం, కాంతాల జగన్ రెడ్డి, మూల రవీందర్ రెడ్డి, ఇక్రమ్, ముస్తాక్ అహ్మద్, ముత్యం శంకర్ గౌడ్, మల్యాల సుజిత్ కుమార్, వెన్నం రజిత రెడ్డి, వంగల విద్యాసాగర్, మునిగంటి అనిల్, కామారెడ్డి రాంరెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, చర్ల పద్మ, గుండాటి శ్రీనివాసరెడ్డి, చింతల కిషన్, లింగంపల్లి బాబు, పొన్నం మధు, మూల జైపాల్, అబ్దుల్ రహమాన్, అమీర్, ముక్క భాస్కర్, రాచర్ల పద్మ, ఇమ్రాన్, ఫహాద్, దన్ను సింగ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువ డిక్లరేషన్‌ను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- రూ.12 వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- కరీంనగర్‌లో కదం తొక్కిన విద్యార్థులు
- తెలంగాణ చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు ‘స్టూడెంట్ మార్చ్’

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 20( ప్రజాజ్యోతి ):
ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్‌లో కళాశాల విద్యార్థులు కదం తొక్కారు. బీజేవైఎం ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు వందలాది మంది విద్యార్థులతో భారీగా ‘స్టూడెంట్ మార్చ్’ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ‘ఫీజుల బకాయి.. బీజేపీ లడాయి’ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం యువ డిక్లరేషన్‌ను అటకెక్కించి యువతను మోసం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ.12 వేల కోట్ల మేర ఉన్నాయని, వాటిని విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని విమర్శించారు. బకాయిలు విడుదల కాకపోవడంతో కొన్ని కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని, దీనివల్ల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల విషయంలో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం అందించే భిక్ష కాదని, విద్యార్థుల హక్కు అని స్పష్టం చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యమయ్యాయని, ముఖ్యంగా విద్యారంగం తీవ్రంగా నష్టపోయిందని రామచందర్‌రావు ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే విద్యార్థుల పక్షాన




బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.
శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై ఆంక్షలు విధించి ఆందోళనలను అడ్డుకోవద్దని పోలీసులకు సూచించారు. పోలీసులు ప్రభుత్వానికి గులాములుగా కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి దేశం పట్ల, వందేమాతరం పట్ల గౌరవం లేదని ఆయన విమర్శించారు.బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ.. ‘స్టూడెంట్ మార్చ్’ సందర్భంగా పోలీసులు అతిగా వ్యవహరించారని, విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలను నోటీసులతో బెదిరించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.
బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అధికారం కోసం హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని ఆరోపించారు.
కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునిల్‌రావు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బాస సత్యనారాయణరావు, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్‌రావు, జిల్లా నాయకులు గుజ్జ శ్రీనివాస్‌రావు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరెడ్ల ప్రవీణ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సంగ నరేష్, నాయకులు ఎడవెల్లి శశిధర్‌రెడ్డి, చిక్కుల కిరణ్, నక్క ప్రమోద్, గుర్రం వెంకటేష్‌గౌడ్, రమేష్‌యాదవ్, వెంకటసాయి, బద్దం రాహుల్‌రెడ్డి, వినయ్, మణిదీప్, నాగరాజు, సందీప్, శ్రీకర్, రాజేందర్, సతీష్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు, బీజేపీ నాయకులు, మండల అధ్యక్షులు, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ కార్నివల్

కరీంనగర్ టౌన్, ఆగస్టు 20( ప్రజాజ్యోతి )
గ్రాండ్ పేరెంట్స్ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చని, వారి ప్రేమ, ఆప్యాయతలు జ్ఞానానికి ప్రతీకలని అల్ఫోర్స్ విద్యాసంస్థల




అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో నిర్వహించిన గ్రాండ్ పేరెంట్స్ కార్నివల్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు పాఠశాల ప్రాంగణంలోని సరస్వతీ మాత విగ్రహానికి పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబంలో వ్యవహరించే విధానం, జీవితంలో లక్ష్యాలను సాధించే మార్గాలు తదితర అంశాలను గ్రాండ్ పేరెంట్స్ నుంచి తెలుసుకుని ఆచరించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ తమ తాతయ్య, అమ్మమ్మలను ఆదర్శంగా తీసుకుని వారి అనుభవాలను జీవితంలో అన్వయించుకోవాలని అన్నారు.
కార్నివల్‌లో భాగంగా గ్రాండ్ పేరెంట్స్ కోసం పలు వినోదాత్మక కార్యక్రమాలు, క్రీడలను నిర్వహించారు. వయసును మరిచి ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్న గ్రాండ్ పేరెంట్స్ ఆనందాన్ని




పంచుకున్నారు. వారు ప్రదర్శించిన నృత్యాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్ మధ్య ఆత్మీయతను పెంపొందించేలా వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ వి. నరేందర్ రెడ్డిని గ్రాండ్ పేరెంట్స్ సాదరంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహించి గ్రాండ్ పేరెంట్స్‌లో నూతన ఉత్సాహాన్ని నింపాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రాండ్ పేరెంట్స్ పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక లోకం కదం తొక్కాలి

### మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

కరీంనగర్ టౌన్,ఆగస్టు 20( ప్రజాజ్యోతి ):
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులు, చట్టాలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం చీఫ్ ప్యాట్రన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. గురువారం కరీంనగర్ బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల వాల్




పోస్టర్‌ను ఆయన నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడేందుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం ద్వారా కార్పొరేట్ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో కరీంనగర్ పద్మనాయక కళ్యాణ మండపంలో జరిగే తెలంగాణ ఏఐటీయూసీ నాలుగో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని, సెప్టెంబర్ 6న నిర్వహించే బహిరంగ సభకు వేలాదిగా కార్మికులు తరలిరావాలని కోరారు.కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, సీపీఐ నాయకులు కొయ్యడ సృజన్ కుమార్, న్యాలపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.


## 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం .. బీజేపీకి కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదు

కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 20 (ప్రజాజ్యోతి)
కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చినప్పటి నుండి 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెమాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డిఅన్నారు.మండిపడ్డారు.గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్‌రెడ్డి మాట్లాడుతూబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్యోద్యమంతో సంబంధం లేని బీజేపీ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గాంధీ కుటుంబంపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తోందన్నారు . 1950లో భారత జాతీయ కాంగ్రెస్ వందేమాతరం గీతాన్ని జాతీయ గీతంగా ఆమోదించిందని, 1951లో జనసంఘ్ పార్టీ ఆవిర్భవించిందని, 1980లో అదే భారతీయ




జనతా పార్టీగా అవతరించిందని పేర్కొన్నారు. అందువల్ల బీజేపీకి కాంగ్రెస్ పార్టీని, కాంగ్రెస్ నాయకులను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు.
సోనియా గాంధీకి రెండుసార్లు ప్రధానమంత్రి పదవి చేపట్టే అవకాశం వచ్చినప్పటికీ ఆమె సున్నితంగా తిరస్కరించారని నరేందర్‌రెడ్డి అన్నారు. మల్లికార్జున ఖర్గే నిబద్ధత కలిగిన ప్రజా నాయకుడని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన విద్యార్థులపై దమనకాండకు పాల్పడిన బీజేపీ ఇప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో బీజేపీతో ఉన్న చీకటి ఒప్పందాల ఫలితంగానే రాష్ట్రంపై రూ.8 లక్షల కోట్ల అప్పు భారం పడిందని ఆరోపించారు. అప్పట్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై బీజేపీ ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు.ప్రధాని మోదీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని నరేందర్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.
సమావేశంలో పర్వతం మల్లేశం, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, కుర్ర పోచయ్య, జీడి రమేష్, ముక్క భాస్కర్, లయక్, మూల కృష్ణారెడ్డి, పెద్దిగారి తిరుపతి, మేకల నర్సయ్య, మామిడి సత్యనారాయణరెడ్డి, తోట అంజయ్య, గుడిపాటి రమణారెడ్డి, షెహెన్షా, ఖలీల్, బత్తుల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్వపల్లి కుటుంబాన్ని పరామర్శించిన పొంగులేటి



**సత్తుపల్లి ఆగస్టు20(ప్రజా జ్యోతి)** పట్టణంలోని సీ.ఎస్.ఐ చర్చ్ గ్రూప్ చైర్మన్ రమేష్ వారి సతీమణి, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు సందీప్ గౌడ్ వారి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందినారు. ఆమె మరణం వార్త తీసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులుబి డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గురువారం వారి స్వగృహానికి వెళ్లి, అరుణ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న చల్లగుండ్ల నరసింహారావు అనారోగ్యంతో బాధపడుతుంటే ఆయనను కూడా మంత్రి పొంగులేటి పరామర్శించి,ఆరోగ్య స్థితిగతులపై తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు,సలహాలు అందజేశారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కౌన్సిలర్లు తోట సుజలా రాణి, యూత్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**సత్తుపల్లి ఆగస్టు20(ప్రజా జ్యోతి)** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను పట్టణంలోని మెయిన్ రోడ్ లో, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి,ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మట్టా మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ప్రధానమంత్రి



చేశారని,ఆయన పదవి చేపట్టిన తర్వాత విద్య,ఉపాధి, సాంకేతిక విజ్ఞానంపై ఆసక్తి చూపారని, ఆ మహనీయుడు జీవితాన్ని పూర్తిగా కాకుండా ముగించటం,బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి,పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ కౌన్సిలర్లు ఎన్.ఎస్.యు.ఐ నాయకులు,కాంగ్రెస్ అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ఇల్లందు, ఆగస్టు 20 (ప్రజా జ్యోతి):** మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను గురువారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జగదాంబ సెంటర్ లో రాజీవ్ గాంధీ ద్రోహానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బోళ్ల సూర్యం, ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ లు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఆధునిక సాంకేతికతకు, సమాచార రంగ అభివృద్ధికి రాజీవ్ గాంధీ విశేష కృషి చేశారని పేర్కొన్నారు. యువతకు ప్రాధాన్యత కల్పించడంతో పాటు దేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించేందుకు ఆయన తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమైనవన్నారు.



**యువతకు స్ఫూర్తిదాయకం**

రాజీవ్ గాంధీ యువతకు ఎన్నో అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారని నాయకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, సాంకేతిక రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కౌన్సిలర్లు కొర్లపాటి శివ కిరణ్, చిల్లా విజయ భారతి, మెరుగు కార్తీక్, గోపగాని రాజు, నాయకులు మున్న, జీవి భద్రం, ఐజాక్, గందె సదానందం, ఉల్లింగ సతీష్, కమల్ కుమార్ కోరి, వత్స వెంకన్న, పర్రె శ్రీనివాస్, కుమార్, మిట్టపల్లి నగేష్, గాలిపల్లి స్వరూప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీతో, పారదర్శకంగా పూర్తి చేయాలి

☆ జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

☆ ఎస్ఐఆర్‌లో భాగంగా నోటీసుల జారీ, ధ్రువపత్రాల పరిశీలన వరకు పక్కాగా చర్యలు చేపట్టాలి

☆ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధృవపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలి

☆ వెంకటాయపాలెం గ్రామంలో ఎస్ఐఆర్‌లో భాగంగానో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్ల నోటీసులు జారీ, దృవీకరణ ప్రతాలు పరిశీలన ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, తదుపరి ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.గురువారం ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలంలోని వి.వెంకటాయపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎస్ఐఆర్‌లో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్ల పరిష్కార ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నోటీసులు అందుకున్న ఓటర్లతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. నోటీసుల జారీకి సంబంధించిన రికార్డులను, ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న ధృవపత్రాలను పరిశీలించి, ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్‌లో ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్ల గుర్తింపు, ఓటరు వివరాల్లో వ్యత్యాసాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం నో మ్యాపింగ్, వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయాలని సూచించారు.నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువు సమయంలో హాజరై తమ పౌరసత్వాన్ని నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధృవపత్రాలను నిబంధనల మేరకు పరిగణనలోకి తీసుకుని, ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని స్పష్టం చేశారు.సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించడంతో పాటు, అక్టోబర్ 15 వరకు నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామాల పరిధిలో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, నిర్ణీత గడువులో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ అన్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు అవసరమైన ధృవపత్రాలతో నిర్ణీత తేదీ,సమయంలో హాజరయ్యేలా బీఎల్ఓలు, సంబంధిత అధికారులు ముందస్తుగా సమాచారం అందించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు.గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ధ్రువపత్రాల స్వీకరణకు తేదీ,సమయాలను ముందుగానే ఖరారు చేసి, ఓటర్లకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్‌లో గుర్తించిన అనామలీస్ కేసులు, మ్యాపింగ్ కాని కేసులకు సంబంధించి బీఎల్ఓల ద్వారా నోటీసు ప్రతిని తప్పనిసరిగా అందజేయాలని చెప్పారు.నోటీసు అందుకున్న ఓటరు నుంచి స్వీకరణ ధ్రువీకరణ తీసుకుని, సంబంధిత రికార్డుల్లో భద్రపరచాలని ఆదేశించారు.నోటీసుల జారీ,ధ్రువపత్రాల స్వీకరణ, పరిశీలన,క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం తదితర ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు.ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సహాయాన్ని అందిస్తూ, ప్రతి కేసును నిబంధనల ప్రకారం పరిశీలించి, నిర్ణీత కాలపరిమితిలో ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటీ అన్సారి,వి.వెంకటాయపాలెం గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ, బీఎల్ఓలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రెడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్‌కు ప్రాతినిధ్యం ఇవ్వాలి

☆ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు ☆ జర్నలిస్టుల హక్కులకు మరోసారి న్యాయస్థానం అండ

☆ ఇది మా టీడబ్ల్యూజేఎఫ్ సభ్యుల విజయం ☆ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రాష్ట్రంలోని అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)ల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)కు ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.మీడియా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటు విషయంలో జర్నలిస్టు సంఘాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరాన్ని హైకోర్టు స్పష్టం చేసింది. అన్ని అర్హులున్న టీడబ్ల్యూజేఎఫ్ కు అక్రెడిటేషన్ కమిటీల్లో ప్రాతినిధ్యం ఇవ్వకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేసే సమయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం ఇవ్వకుండా వ్యవహరించడాన్ని సవాల్ చేస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు దాఖలైన రిట్ పిటిషన్‌పై గత ఆరు నెలలుగా పలుమార్లు విచారణ జరిగింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ కార్యాలయ న్యాయవాదులు,పిటిషనర్ తరఫున న్యాయవాదులు తమ వాదనలు కోర్టు ముందు వినిపించారు.ఇరుపక్షాల వాదనలు, ప్రభుత్వ ఉత్తర్వులు,మీడియా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటు విధానం, జర్నలిస్టు సంఘాల ప్రాతినిధ్యానికి సంబంధించిన నిబంధనలను పరిశీలించిన అనంతరం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ మొహినుద్దీన్‌ల ధర్మాసనం సోమవారం తీర్పును వెలువరించింది. రాష్ట్రంలోని అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్‌కు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈ తీర్పుతో రాష్ట్రంలోని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌కు అధికారిక ప్రాతినిధ్యం లభించే మార్గం సుగమమైంది. జర్నలిస్టు సంఘాల మధ్య సమాన అవకాశాలు,పారదర్శకత,న్యాయబద్ధమైన ప్రాతినిధ్యానికి ఈ తీర్పు దోహదపడుతుందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.హైకోర్టు తీర్పును తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకత్వం హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించింది.జర్నలిస్టుల హక్కులు,గౌరవం,సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలన్న తమ పోరాటానికి ఇది న్యాయపరమైన విజయమని పేర్కొంది. ఈ తీర్పును వెంటనే అమలు చేసి,అన్ని జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీల్లో టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సంఘం నాయకులు కోరారు.ఈ తీర్పు భవిష్యత్తులో మీడియా అక్రెడిటేషన్ కమిటీల ఏర్పాటులో అన్ని గుర్తింపు పొందిన జర్నలిస్టు సంఘాలకు సముచిత ప్రాధాన్యం కల్పించేలా మార్గదర్శకంగా నిలుస్తుందని జర్నలిస్టు వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.న్యాయం, ధర్మం తమవైపు ఉందని,హైకోర్టు ఇచ్చిన తీర్పు తమ సంఘం సభ్యుల విజయం అని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పేర్కొన్నారు.

# వణికిస్తున్న వానరాలు

☆ జనం బెంబేలు..

☆ జనవాసాల్లో గుంపులు గుంపులుగా సంచారం

☆ ఇంటి నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్న ప్రజలు

☆ ఇండ్లలోకి చొరబడి నానా బీభత్సం..

☆ తలుపులు పెట్టినా రక్షణ కరువు

☆ భయంతో బిక్కుబిక్కుమంటున్న జనం..

☆ శాశ్వత పరిష్కారం చూపాలని వేడుకోలు

**ఇల్లందు, ఆగస్ట్ 20 (ప్రజా జ్యోతి)** జనవాస ప్రాంతాల్లో వానరాల సంచారం ప్రజలను వణికిస్తుంది. పట్టణంలోని పలు కాలనీలు, వీధుల్లో కోతులు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇంటి పరిసరాల్లోకి వచ్చి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, వస్తువులను చిందరవందర చేయడం, ఇళ్లపైకి ఎక్కి హడావుడి సృష్టించడం వంటి ఘటనలతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయం**

వానరాల గుంపులు ఎప్పుడు ఎక్కడి నుంచి వస్తాయో తెలియని పరిస్థితి నెలకొనడంతో పలువురు ఇంటి నుంచి బయటకు రావాలంటేనే జంకుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు కోతుల సంచారంతో భయాందోళనకు గురవుతున్నారని వాపోతున్నారు. వీధుల్లో గుంపులుగా సంచరిస్తున్న కోతులను చూసి ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**ఇంట్లోకి చొరబడి బీభత్సం**

ఇళ్ల తలుపులు, కిటికీలు తెరిచి ఉన్న సమయంలో కోతులు లోపలికి చొరబడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వంటగదిలోని ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడంతో పాటు ఇంట్లోని వస్తువులను కిందపడేసి చిందరవందర చేస్తున్నాయని చెబుతున్నారు. కొన్నిసార్లు వాటిని బయటకు పంపేందుకు ప్రయత్నిస్తే ఎదురు తిరుగుతున్నాయని, దీంతో ప్రజలు మరింత భయపడుతున్నారని పేర్కొంటున్నారు.

**తలుపులు పెట్టినా రక్షణ కరువు**

కోతుల బెడద నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు ఇళ్ల తలుపులు, కిటికీలు మూసుకుంటున్నా పూర్తిస్థాయిలో రక్షణ లభించడం లేదని అంటున్నారు. ఇంటి పైకప్పులు, గోడలు, విద్యుత్ స్తంభాలపైకి ఎక్కుతూ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తిరుగుతున్న వానరాల గుంపులతో స్థానికులు అప్రమత్తంగా ఉండాల్సి వస్తుంది. అయినప్పటికీ ఏదో ఒక సందర్భంలో జనంపైకి ఎగబడడం చేయడం జరుగుతుంది.

**చిన్నారులు, వృద్ధులపై ఆందోళన**

వీధుల్లో ఆడుకునే చిన్నారులు, ఒంటరిగా బయటకు వచ్చే వృద్ధులు కోతుల బారిన పడే ప్రమాదం ఉందని





ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోతుల సంఖ్య పెరుగుతున్న కొద్దీ సమస్య కూడా తీవ్రమవుతుందని, అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. అంతేకాకుండా వీధుల్లో చెత్త పేరుకుపోవడం, ఆహార వ్యర్థాలు బహిరంగంగా పడేయడం వల్ల కోతులు జనవాసాల వైపు ఆకర్షితమవుతున్నాయని స్థానికులు భావిస్తున్నారు. చెత్తను క్రమం తప్పకుండా తొలగించడంతో పాటు ప్రజలు కూడా ఆహార వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.



**శాశ్వత పరిష్కారం చూపరూ**

కోతుల బెడదపై తాత్కాలిక చర్యలతో కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, వానరాలను సురక్షితంగా నియంత్రించే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలకు, వానరాలకు ఎలాంటి హాని కలగకుండా నిపుణుల సూచనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**అధికారులు స్పందించాలని వేడుకోలు**

రోజురోజుకూ సమస్య తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో మున్సిపల్, అటవీశాఖ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. జనవాస ప్రాంతాల్లో కోతుల గుంపుల సంచారాన్ని నియంత్రించి ప్రజలకు భద్రత కల్పించాలని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను వేడుకుంటున్నారు.

## పోడు భూముల్లో మొక్కలు నాటితే ఊరుకోం



**చర్ల, ఆగస్టు 20 :(ప్రజా జ్యోతి):** తరతరాలుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో కందకాలు తవ్వి మొక్కలు నాటేందుకు అటవీ అధికారులు ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ హెచ్చరించారు. ఈ మేరకు గురువారం చర్ల అటవీ శాఖ రేంజర్ రజితకు న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముసలి సతీష్ మాట్లాడుతూ చర్ల మండలం పోరాటాల గడ్డగా, విప్లవాలకు అడ్డాగా పేరొందిందన్నారు. చిన్నమిడిసీలేరు, కొయ్యూరు, రేగుంట, మామిడిగూడెం ప్రాంతాల్లో గిరిజన ఆదివాసీలు తరతరాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో కందకాలు తవ్వి మొక్కలు నాటే చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు రక్షణ కల్పించేలా రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్, పేసా చట్టం, 1/70 చట్టం, అటవీ హక్కుల చట్టం వంటి చట్టాలు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో గిరిజనుల హక్కులు ఉల్లంఘనకు గురవుతున్నాయని ఆరోపించారు. పోడు భూముల్లో గిరిజనులు సాగు చేసుకుంటున్న పంటలను ధ్వంసం చేసి, చుట్టూ కందకాలు తవ్వి మొక్కలు నాటడం వల్ల వారి జీవనాధారం దెబ్బతింటోందని అన్నారు. సమస్యను పరిష్కరించకపోతే ఆదివాసీ ప్రజలను ఐక్యం చేసి, ఆదివాసీ సంఘాలు, ప్రజా సంఘాలు, మేధావులను కలుపుకుని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ చర్ల మండల నాయకులు సంతపూరి సురేష్, గొంది ముయన్న, దుమ్ముగూడెం మండల నాయకుడు కుంజ జోగారావు, మడకం సమ్మక్క, ఇర్ప ప్రసాద్, తెల్లం పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ కాంగ్రెస్ లో వర్గ విభేదాలపై అధిష్టానం సీరి యస్

ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 20 (ప్రజా జ్యోతి ): ఆదిలాబాద్ జిల్లాలో నెలకొ న్న వర్గ విభేదాలపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీవ్ర ఆగ్ర హంతో ఉన్నట్లు తెలుస్తోం ది.ఇటీవల ఆదిలాబాద్ జి ల్లా ఉట్నూరులో జరిగిన పి ఎసి సమావేశంలో రెండు వ ర్గాలు బాహా బాహికి దిగా యి. ఏఐసిసి కార్యదర్శి, రా ష్ట్ర పరిశీలకులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మం త్రి సమక్షంలో ఈ ఘట న జరగడం సంచలనం రేకె త్తించింది. ఆదిలాబాద్ ని యోజ కవర్గ ఇన్‌చార్జ్ కంది శ్రీనివా స్ రెడ్డి, ఆదిలాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స భ్యుడు సంజయ్ లు సీని యర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ చేర్మేన్ సం జీవ్ రెడ్డి పైకి పరుశ జాలం తో బూతులు తిట్టడాన్ని ఆ దిష్టాణం తీవ్రంగా పరిగణిం చింది. టీపీసీసీ క్రమశిక్షణ చ ర్యల కమిటీ ఈ మేరకు ఇ రువురు నేతలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆగస్టు 17న ఉట్నూర్‌లో జ రిగిన పిఏసి సమావేశంలో పార్టీ నాయకత్వంపై అభ్యం తరకరమైన, అసభ్యకరమై న పదజాలం ఉపయోగించ డం, సమావేశానికి అంతరా యం కలిగించడం, సీనియర్ నాయకుల సంయమాన్ని గౌ ర వించకపోవడం వంటి అం శాలపై వివరణ కోరుతూ ఈ నోటీసులు జారీ చేసినట్లు పే ర్కొంది. నోటీసులు అందు కున్న ఇరువురు నేతలు కం ది శ్రీనివాస్ రెడ్డి, సంజయ్ లు మూడు రోజుల్లోగా లిఖి తపూర్వక వివరణ ఇవ్వాల ని క్రమశిక్షణ చర్యల కమిటీ ఆదేశించింది.

## కమిషన్ కోసమే 22 ఏ జాబితా

### 30శాతం కమీషన్ల వసూళ్లపై జవాబివ్వాలి
### మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్20(ప్రజాజ్యోతి): కమిషన్‌ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం 22 ఏ తీసుకొచ్చిందని బిఆర్ఎస్ నేత, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల ఇండ్లు, ప్రయివేట్ భూములను 22 ఏ లో చేర్చే అధికారం మీకు ఎవరు ఇచ్చారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 22 ఏ ను అడ్డం పెట్టుకొని భూముల యజమానులను భయపెట్టి 30 నుండి శాతం కమిషన్లను వసూలు చేసిన మాట వాస్తవం కాదా? అని నిలదీశారు. గురువారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం



తప్పిదాలు చేసి అధికారులపై నెపం పెట్టి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తుందని విమర్శించారు. కరోనా సమయంలో సరిపడా ఆక్సిజన్, బెడ్ లు లేక ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ అవసరాల కోసం ముందు చూపుతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం సనత్ నగర్, అల్వాల్, కొత్తపేట ప్రాంతాలలో కార్పొరేట్ స్థాయి హాస్పిటల్స్ నిర్మాణ పనులు చేపట్టిందని వివరించారు. తమ ప్రభుత్వ హయాంలోనే 60 శాతం పనులు పూర్తయ్యాయి అనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. సనత్ నగర్ టిమ్స్‌ను కట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకోవడం అవివేకమని విమర్శించారు. హాస్పిటల్ లో అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించకుండా హడావుడిగా ప్రారంభించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. హాస్పిటల్ ప్రారంభోత్సవ సభలో అధికారిక కార్యక్రమం అనే సోయి లేకుండా వైద్యులు, నర్సింగ్ విద్యార్థుల ముందు ముఖ్యమంత్రి నోటికొచ్చినట్లు పచ్చి అబద్దాలు మాట్లాడారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ లు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని, నోటిని అదుపులో పెట్టుకోవాలని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. బాధ్యత గల పదవిలో ఉంటూ గౌరవం, సంస్కారం లేకుండా నోటికొచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు సంస్కారం అడ్డం వస్తుందని, లేదంటే మీకన్నా ఎక్కువ మాట్లాడగలమని చెప్పారు. ప్రజాపాలన అని ఒక వైపు ప్రచారం చేసుకుంటూ మరో వైపు నిర్బంధాలు, అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## ఇస్లాంపుర లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**తనిఖీలలో 110 ద్విచక్ర వా హనాలు, 1 ఆటో, 4 కార్లు, స్వాధీనం**

**150 మంది పోలీసు సిబ్బం దితో తెల్లవారుజామున వి స్తృత తనిఖీలు**

**నంబర్ ప్లేట్ లేని, ఫేక్ నంబ ర్ ప్లేట్ కలిగిన 15 బైక్స్ స్వాధీనం**

**గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, మట్కా లాంటి చట్టవ్యతిరేక కార్యక లాపాలపై హెచ్చరిక**

**ట్రాఫిక్ నియమ నిబంధన లు పాటించాలి, హెల్మెట్ ధ రించాలి**

**ఉట్నూర్ ఏఎస్పీ రూత్విక్ సాయి కొట్టే ఐపీఎస్**

ఇచ్చోడ రూరల్, ఆగస్టు20,( ప్రజా జ్యోతి ): జిల్లాలో శాంతిభద్రతల పరి రక్షణ, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం, నేరాల ని యంత్రణ, ప్రజలతో పోలీసు ల అనుసంధానాన్ని మరిం త బలోపేతం చేయడం ల క్ష్యంగా గురువారం ఇచ్చోడ మండలంలోని ఇస్లాంపుర గ్రామంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ఆదేశా లు మేరకు కమ్యూనిటీ కాం టాక్ట్ కార్యక్రమాన్ని గురువా రం తెల్లవారు జామున నుం డి నిర్వహించినట్లు ఉట్నూ ర్ ఏఎస్పీ రుత్వీక్ సాయి కొ ట్టే ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద యం 5 గంటల నుంచే సు మారు 150 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యే క తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 110 ద్విచక్ర వా హనాలు, 1 ఆటో, 4 కార్, స్వాధీనం చేసుకున్నారు. ఫే క్ నెంబర్ ప్లేట్లు అమర్చిన 15 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపా రు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఆ సాంఘిక, చట్టవ్యతిరేక కా ర్యకలాపాలను ఎట్టి పరి స్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.





ముఖ్యంగా గంజాయి నిర్మూలనకు జి ల్లా పోలీసులు ప్రత్యేక ప్రా ధాన్యత ఇస్తున్నారని, గం జాయి సేవించడం, నిల్వ ఉంచడం, రవాణా చేయ డం, సరఫరా చేయడం లే దా విక్రయించడం వంటి చ ర్యలకు పాల్పడిన వారిపై కఠిన కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసు కుంటామని హెచ్చరించా రు. ప్రభుత్వ రాయితీ (పిడి ఎస్) బియ్యాన్ని కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, విక్రయించడం లేదా అక్ర మంగా తరలించడం నేరమ ని, అలాంటి వారిపై కఠిన చ ర్యలు తీసుకుంటామని హె చ్చరించారు. అలాగే సీసీటీ వీ కెమెరాల ప్రాధాన్యత తె లియజేస్తూ కాలనీ మొత్తం కలిసికట్టుగా సిసిటీవీ కెమె రాలను ఏర్పాటు చేసుకోవా లని సూచించారు. రోడ్డు భ ద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిస రిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిం చడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచిం చారు. చట్ట వ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడవ ద్దని తెలిపారు, నిబంధనలు ఉల్లంఘించిన కేసులు న మోదు చేసి కఠినమైన చర్య లు తీసుకో బడతాయని హె చ్చరించారు. ఈ కార్యక్రమం లో ఏఆర్ డిఎస్పి కమతం ఇంద్ర వర్ధన్, సిఐలు సిహెచ్ రమేష్, కె నరేష్ కుమార్, రి జర్వ్ ఇన్‌స్ప ెక్టర్లు డి వెంకటి, టి. మురళి, ఎన్ చంద్రశేఖ ర్, ఎస్సైలు, రిజర్వ్ సిబ్బం ది, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆక్రమణల చెరలో కన్నాన్‌పల్లి పెద్ద చెరువు?

**ఎఫ్‌టీఎల్‌లో 30 ఎకరాల చేపల చెరువులు?**

**చెరువును కాపాడాలంటూ యువకుల వినతుల పర్వం..**

**సానుకూలంగా స్పందించిన కలెక్టర్**

అందోల్, ఆగస్టు 20: సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం కన్నాన్‌పల్లి పెద్ద చెరువును ఆక్రమణల నుంచి కాపాడాలని కోరుతూ గ్రామ యువకులు అధికారులను ఆశ్రయిస్తున్నారు. తమ గ్రామ వ్యవసాయానికి ప్రధాన నీటి వనరుగా ఉన్న చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో సుమారు 30 ఎకరాల్లో చేపల చెరువులు ఏర్పాటు చేస్తున్నారని, వాటికి నీటిని నింపేందుకు పెద్ద చెరువు నుంచి భారీ కెనాల్ తవ్వి నీటిని తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి చెరువును పరిరక్షించాలని కోరారు. కన్నాన్‌పల్లి, శేరిమల్లారెడ్డిపల్లి, గడిపెద్దాపూర్, రాంసాన్‌పల్లి గ్రామాల వ్యవసాయానికి పెద్ద చెరువు కీలక ఆధారమని గ్రామస్తులు తెలిపారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో చేపల చెరువులు నిర్మించడం వల్ల చెరువు నీటి నిల్వ సామర్థ్యం తగ్గి రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువు అసలు ఎఫ్‌టీఎల్, శిఖం, హద్దులను రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా సర్వే చేసి నిర్ధారించాలని యువకులు డిమాండ్ చేశారు. అనంతరం బౌండరీలు ఏర్పాటు చేసి చెరువు భూములను శాశ్వతంగా పరిరక్షించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా చేపల చెరువులు, కాలువలు ఏర్పాటు చేశారా? అనే అంశాన్ని కూడా అధికారులు తేల్చాలని విజ్ఞప్తి చేశారు. చెరువు పరిరక్షణ కోసం బుధవారం ఎమ్మార్వోకు, గురువారం జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ అధికారులకు యువకులు వినతిపత్రాలు సమర్పించారు.





సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. చెరువుకు సంబంధించిన పూర్తి సమాచారం, రికార్డులు తన టేబుల్‌పై ఉండేలా చూడాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించినట్లు యువకులు తెలిపారు. త్వరలో క్షేత్రస్థాయిలో చెరువును పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. పెద్ద చెరువును పరిరక్షించి నాలుగు గ్రామాల రైతులకు భరోసా కల్పించాలని యువకులు కోరారు. ఎఫ్‌టీఎల్‌లోని నిర్మాణాలు, నీటి తరలింపు వ్యవహారంపై విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో లక్ష్మయ్య, రాములు, బాల్‌రాజ్, మహేష్, ఆసిఫ్, నవీన్, యాదయ్య, ఆంజనేయులు, అంజి పాపయ్య, రమేష్, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

## నైజీరియాలో ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

వెలికితీసినట్లు ప్రాథమికంగా ధ్రువీకరిస్తున్నాం" అని యూసుఫ్ అన్నారు. జలయితే ప్రయాణికులు గురువారం వరి నాట్లు వేయడానికి లేదా కోత కోయడానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెప్పినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో బోటులో సుమారు 70 మంది దాకా ఉన్నట్లు సమాచారం. అధిక లోడుతో వెళ్తుండడమే ప్రమాదానికి కారణం అని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

మరోవైపు కెన్యాలో ఘోర ప్రమాదం జరిగింది. సంబూరు కౌంటీలోని మౌంట్ ఒలోలోక్వే సమీపంలో బుధవారం ఉదయం పర్యాటక హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో హెలికాప్టర్‌లో ఉన్న ఏడుగురూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఐదుగురు అమెరికన్లతో పాటు ఈక్వెడార్ నేషనల్ ఇంటెలిజెన్స్ సెంటర్ డైరెక్టర్ జనరల్ మిషెల్ సెన్సి-కొంటుగి, ఆయన భార్య స్టెఫానీ హెల్లిహాన్ ఉన్నారు. యూరోకాప్టర్ ఈసీ130 బీ4 హెలికాప్టర్ లోయిసాబా కన్జర్వెన్సీ నుంచి ఎవాసో న్యిరో ప్రాంతం వైపు వెళుతుండగా హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. ఈ ప్రాంతం సఫారీ, వన్యప్రాణుల వీక్షణకు ప్రసిద్ధి చెందింది. పర్యాటకులను తీసుకెళ్లే ఈ హెలికాప్టర్ మౌంట్ ఒలోలోక్వే సమీపంలో ఉదయం సుమారు 9.13 గంటలకు కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి కచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. కెన్యా విమాన ప్రమాద దర్యాప్తు అధికారులు ఇప్పటికే విచారణ చేపట్టారు. హెలికాప్టర్ ఎందుకు కూలిపోయిందనే విషయంపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. ప్రమాదానికి గురైన హెలికాప్టర్‌ను లేడీ లోరీ హెలికాప్టర్స్ సంస్థ నిర్వహిస్తోంది. లగ్జరీ సఫారీ సంస్థ ఒబియాండ్‌కు చెందిన అతిథులు ఇందులో ప్రయాణిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. ప్రమాదం జరిగిన ప్రాంతం కొండలు, కఠినమైన భూభాగంతో ఉండటంతో సహాయక, గాలింపు చర్యలకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు కెన్యా రెడ్‌క్రాస్ తెలిపింది. అంతేకాకుండా ప్రమాద స్థలంలో మంటలు చెలరేగడంతో సహాయక బృందాలు అక్కడికి చేరుకోవడం మరింత కష్టమైందని వెల్లడించింది. ఈక్వెడార్ ఇంటెలిజెన్స్ చీఫ్ మిషెల్ సెన్సి-కొంటుగి, ఆయన భార్య స్టెఫానీ హెల్లిహాన్ కూడా ఈ ప్రమాదంలో మరణించారు. అంతే కాకుండా వారి ఎగ్జిక్యూటివ్ జోస్ సువారెజ్ కూడా మృతుల్లో ఉన్నారని గుర్తించారు. ఈక్వెడార్ అధ్యక్ష కార్యాలయం సెన్సి-కొంటుగి కుటుంబానికి సంతాపం తెలిపింది. మరోవైపు, ఐదుగురు అమెరికన్ పౌరులు మృతి చెందినట్లు అమెరికా విదేశాంగ శాఖ ధ్రువీకరించింది. మృతుల కుటుంబాలకు సహాయం అందించేందుకు అమెరికా రాయబార కార్యాలయం కెన్యా అధికారులతో సంప్రదింపులు జరుపుతోంది. ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన వారు లేరని అధికారులు స్పష్టం చేశారు.

## సుష్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం

హైదరాబాద్,ఆగస్ట్20(ప్రజాజ్యోతి): తన కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. ఆ వ్యాఖ్యలతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. గురువారం టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఆమె లేఖ రాశారు. ఈ సందర్భంగా తన కుమార్తె చేసిన వ్యాఖ్యలపై ఆ లేఖలో మంత్రి కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తన కుమార్తె అయినంత మాత్రాన.. ఆమె వ్యక్తిగత అభిప్రాయాలకు మరొకరు రాజకీయంగా బాధ్యత వహించాలనడం సముచితం కాదని స్పష్టం చేశారు. సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేయడం సహజ న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై, పార్టీ క్రమశిక్షణా నియమావళిపై తనకు సంపూర్ణ గౌరవం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలు, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఈ అంశంలో తన ప్రమేయం లేదని గుర్తించాలని కమిటీకి ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో తనకు జారీ చేసిన నోటీసును ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా క్రమశిక్షణా కమిటీని మంత్రి కొండా సురేఖ కోరారు. వరంగల్ జిల్లా గీసుకొండలో బుధవారం మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను ఆమె అభిమానులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె కుమార్తె సుస్మితా పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుస్మిత మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో పరకాల నుంచి తాను బరిలో దిగుతానని ప్రకటించారు. పార్టీ అధిష్ఠానం తనకు టికెట్ ఇవ్వకున్నా.. ఇండిపెండెంట్‌గా బరిలో దిగుతానని వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. సుస్మిత వ్యాఖ్యలు మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో సుస్మితా పటేల్ వ్యాఖ్యలపై పార్టీ అధిష్ఠానం సీరియస్ అయింది. పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్.. ఈ అంశంపై నివేదిక ఇవ్వాలని పీసీసీని కోరింది. అలాగే క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి కూడా స్పందించారు.

# సమస్యల పరిష్కారమే అసలైన సమాఖ్యవాదం

మొదటిపేజీ తరువాయి..



ఆయన పేర్కొన్నారు. మహాబలిపురంలో జరిగిన 31వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో ఆయన తెలంగాణ వైఖరిని స్పష్టంగా వెల్లడించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కర్నాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేరళం ముఖ్యమంత్రి వీడీ సతీషన్, తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ఇతర కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహాబలిపురంలోని చారిత్రక కట్టడాలను ప్రస్తావించారు. బలమైన నిర్మాణానికి ప్రతి భాగం ఒకేలా ఉండాల్సిన అవసరం లేదని, ప్రతి భాగం తన వంతు భారాన్ని మోయాల్సి ఉంటుందని అన్నారు. భారత సమాఖ్య వ్యవస్థ కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని పేర్కొన్నారు. భిన్నమైన ప్రయోజనాలను న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా, సమర్థవంతంగా సమన్వయం చేయగల సంస్థలు ఉండటమే నిజమైన సమాఖ్యవాదమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు, ప్రతిభ కోసం రాష్ట్రాల మధ్య పోటీ సహజమేనని ఆయన చెప్పుకొచ్చారు. నదులు, విద్యుత్ గ్రిడ్లు, కార్మికులు, వ్యాపారాలకు రాష్ట్ర సరిహద్దులు అడ్డంకులు కావని డిప్యూటీ సీఎం చెప్పారు.సమస్యలు రాష్ట్ర సరిహద్దుల ను ప్రభుత్వ÷ళ్లె కంటే వేగంగా దాటుతాయి భట్టి చమత్కరించారు. ఈ పరస్పర ఆధారిత పరిస్థితుల నేపథ్యంలో దక్షిణ ప్రాంతీయ మండలి వంటి సంస్థల ప్రాధాన్యత మరింత పెరుగుతోందన్నారు. నిబంధనలు స్పష్టంగా ఉ ండడంతో పాటుగా అన్ని రాష్ట్రాలకు ఒకే




నిబంధనలు వర్తించాలని తెలంగాణ కోరుకుంటోందని తెలిపారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ చాలా స్పష్టంగా ఉందని చెప్పారు. ఇప్పటికే ఏర్పాటైన చట్టపరమైన వ్యవస్థల ప్రకారం రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన వాటాను తెలంగాణ కచ్చితంగా కోరుకుంటోందని చెప్పారు. దిగువ రాష్ట్రాల హక్కులకు భంగం కలిగించే ఏకపక్ష చర్యలను అడ్డుకోవాలని, కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని అన్ని రాష్ట్రాలకు ఒకే సూత్రాలను వర్తింపజేయాలని ఆయన చెప్పారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల కేటాయింపు అంశం ప్రస్తుతం కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్?ఎఎ పరిధిలో ఉందని ఆయన గుర్తు చేశారు. చట్టపరమైన పక్రియ ద్వారా త్వరగా సమస్యకు పరిష్కారం కనుగొనాలని ఆయన చెప్పారు. మిగులు జలాలపై దిగువ రాష్ట్రంగా తెలంగాణకు ఉన్న హక్కులను దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ మండలి సమావేశంలో భట్టి విక్రమార్క మరోసారి స్పష్టంగా చెప్పారు. పాలమూరు?రంగారెడ్డి, నక్కలగండి ఎత్తిపోతల పథకాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించాలని చెప్పారు. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ చర్యలు కొనసాగుతున్నాయని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత?చేవెళ్ల ప్రాజెక్టును పునరుద్ధరించే చర్యలు కూడా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. పాలమూరు?రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో మిగిలిన పనులను పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్రం సహకరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 అమల్లోకి వచ్చి 12 ఏళ్లు గడిచినా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ఈ సమస్యలకు తుది పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. పరిష్కారం అంటే అంతులేని ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగించడం కాదని, ప్రతి కొన్ని సంవత్సరాలకు కొత్త అర్థాలు, వివరణలు ఇవ్వడం కూడా కాదని ఆయన వ్యాఖ్యానించారు. పెండింగ్ అంశాలు ఇకపై తుది నిర్ణయాలు, సమర్థవంతమైన అమలు దిశగా సాగాలని తెలంగాణ కోరుకుంటోందని అన్నారు. షెడ్యూల్ లోని ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్ల విభజనకు సంబంధించి 23 సంస్థలపై తెలంగాణ తన అభిప్రాయాలను ఇప్పటికే కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సమర్పించిందని తెలిపారు. ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం?2014కు సంబంధించి సమస్యల పరిష్కారానికి తెలంగాణ సిద్ధంగా ఉ ందని తెలిపింది. సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలని కోరుకుంటున్నప్పటికీ, అది తప్పనిసరిగా చట్టపరమైన వ్యవస్థ పరిధిలోనే ఉ ండాలని స్పష్టంగా చెప్పారు. షెడ్యూల్?చీ సంస్థలకు సంబంధించిన ఆస్తుల విభజనను ఆంధప్రదేశ్ కోరుతోందని, అయితే పునర్వ్యవస్థీకరణ చట్టంలో అందుకు స్పష్టమైన ఆధారం లేవని ఆయన చెప్పారు. సెక్షన్ 75 కింద సౌకర్యాల కొనసాగింపునకు సంబంధించిన అంశాలు మినహా ఎలాంటి ఆస్తుల విభజనకు చట్టపరమైన మద్దతు లేదని తెలిపారు. ఈ అంశం ఆంధప్రదేశ్ హైకోర్టు పరిధిలో కూడా పెండింగ్‌లో ఉన్నందున, చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా న్యాయపరమైన పక్రియ ద్వారానే పరిష్కారం కనుగొనాలని కోరారు. నీటి భద్రత, ఇంధన భద్రత, వాతావరణ మార్పులు, పట్టణీకరణ, రవాణా?లాజిస్టిక్స్, ఆర్థిక పోటీతత్వం వంటి అంశాలు రాబోయే రోజుల్లో దక్షిణాది రాష్ట్రాలకు కీలక సవాళ్లుగా మారనున్నాయని అన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు రాష్ట్రాలు పోటీ పడుతూనే పరస్పరం సహకరించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. దక్షిణ భారతదేశం కలిసి అభివృద్ధి చెందితే, భారతదేశం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తదుపరి 32వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య సమస్యలకు చర్చల ద్వారా శాశ్వత పరిష్కారాలు కనుగొనాలని ఆకాంక్షించారు. ట్రిబ్యునల్ లేకుండా, కమిటీ లేకుండా, బహుశా మరోసారి ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా లేకుండా సమస్యలు పరిష్కారం కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967